

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


గంటలో శ్రీవారి దర్శనం!
- టీటీడీలో ప్రయోగాత్మకంగా ఏఐ విధానం అమలు
- నేటి నుండి వారం పాటు ప్రొజెక్టర్ ప్రజెంటేషన్ 5
- పాలకమండలి తీర్మానం అమలుకు ఛైర్మన్ చర్యలు


## రచయిత పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

### - అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. 'దీపిక అభ్యుదయ వ్యాస సంపుటి'కిగాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. పెనుగొండ లక్ష్మీనారాయణ గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. 1972నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించి, 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఇదిలావుంటే, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకోబోతున్న ప్రముఖ రచయిత పెనుకొండ లక్ష్మీనారాయణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. బుధవారం ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'పల్నాడు జిల్లా చెరువుకొమ్ముపాలెంకు చెందిన పెనుకొండ లక్ష్మీనారాయణ అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం అభినందనీయం. ఆయన రచించిన దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికి సాహితీ విమర్శ క్యాటగిరిలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం గొప్ప విషయం. జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన లక్ష్మీనారాయణను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను' అంటూ పోస్టు చేశారు.





## ప్రజల దాహం తీర్చే..

# అమృతధార కురిపిద్దాం




- గత ప్రభుత్వం చేపట్టిన జేజేఎం పనులన్నీ నిరుపయోగం
- కేరళ రూ.45 వేల కోట్లు అడిగితే, ఏపీ రూ.26 వేల కోట్లే కోరింది
- గత పాలకుల తప్పిదాలతో జల్ జీవన్ మిషన్ అస్తవ్యస్తం
- పైపులు, బోర్లు వేసి పథకం ఆలోచనకు తూట్లు పొడిచారు
- తాజాగా కేంద్రమంత్రిని రూ.70 వేల కోట్లు కోరాం
- సమగ్ర డీపీఆర్ అందిస్తే.. గడువు పెంచేందుకు కేంద్రం సుముఖం
- తాగునీటి వెతలకు శాశ్వత పరిష్కారం చూపిద్దాం
- జిల్లా యూనిట్‌గా ప్రణాళిక తయారు చేయండి
- మానవతా దృక్పథంతో ప్రజల కోసం సమష్టిగా పనిచేద్దాం
- జేజేఎం వర్క్‌షాప్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ పిలుపు

2

## కొత్తపట్నంలో ఫిషింగ్ హార్బర్

### 15వేల మందికి ఉపాధి అవకాశాలు

అమరావతి (చైతన్య రథం): ఏపీకి కేంద్రం మరో శుభవార్త వినిపించింది. ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. సాగరమాల 2 ప్రాజెక్టు కింద ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తారు. కొత్తపట్నం మండలంలో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని.. దీని నిర్మాణం కోసం అవసరమైన 40 ఎకరాల భూమిని గుర్తించాలని కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు కేంద్రం నుంచి ఉత్తర్వులు అందాయి. రూ.400 కోట్ల వ్యయంతో కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ రూపుదిద్దుకోనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా ఇప్పటికే ఐదుచోట్ల ఫిషింగ్ హార్బర్లు నిర్మాణ దశల్లో ఉన్నాయి. ప్రకాశం జిల్లాలోని మత్స్యకారులకు ఇది భారీ శుభవార్త అని చెప్పాలి. కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ ద్వారా సుమారుగా 15వేలమంది మత్స్యకార కుటుంబాలకు లబ్ధి కలగనుంది. ఫిషింగ్ హార్బర్‌లో కోల్డ్ చైన్ వ్యవస్థ, రోడ్లు, యాంకరింగ్ సౌకర్యాలు.. మత్స్యకారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనున్నారు. దీంతో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రకాశం జిల్లా వాసుల కల త్వరలో సాకారం కానుంది.



## విజయసాయి రెడ్డి సత్యశీలత నిరూపించుకోవాలి



- మదన్‌మోహన్ ఆరోపణలకు ఏ2నే సమాధానం చెప్పాలి
- నైతిక బాధ్యతగా ఎంపీ పదవికి రాజీనామా చేయాలి
- స్వచ్ఛందంగా డీఎన్‌ఏ టెస్ట్ చేయించుకోవాలి
- దీనిపై వైసీపీ చీఫ్ జగన్‌రెడ్డి స్పందించాలి
- ఆరోపణలు వస్తున్నా ఎందుకు సస్పెండ్ చేయడం లేదు?
- వాస్తవాలు బయటపడతాయని ఏ1కు భయమా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

5

## కార్పొరేట్‌కు దీటుగా.. 'బీసీ' సివిల్ సర్వీసెస్ కోచింగ్




- బీసీ స్టడీ సర్కిల్‌తోపాటు ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన మంత్రి
- తొలి విడతగా 110 మందికి శిక్షణ
- ఐదు ఎకరాల్లో భవన నిర్మాణం: మంత్రి సవిత

4

ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ విధానంతో

## సకాలంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి

4

ఎన్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజాన్ని సమీక్షించిన సీఎస్

## రక్షణ కల్పించండి

- వైసీపీ దందాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ
- వినతులు స్వీకరించిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు

6



ఆర్ఎంసీ అభివృద్ధికి ప్రణాళిక

## డీపీఆర్ సిద్ధం చేయాలంటూ మున్సిపల్ మంత్రి ఆదేశం

- గాడితప్పిన ఆర్థిక, పాలనా వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం
- ఏడీబీ, అమృత్ 2.0 నిధుల కేటాయింపుల్లో కేంద్రం సానుకూలత
- 2025 ఫిబ్రవరికి పనులను ప్రారంభించి, రెండేళ్లలో పూర్తిచేస్తాం
- చెత్త నుంచి సంపద సృష్టి డంపింగ్ యార్డ్ లేని నగరాల అభివృద్ధికి కృషి
- నగర పాలికపై మంత్రి నారాయణ సమీక్ష

3

చైతన్యరథం

## రాష్ట్ర ప్రజల దాహం తీర్చే..

# అమృతధార కురిపిద్దాం

- గత ప్రభుత్వం చేపట్టిన జేజేఎం పనులన్నీ నిరూపయోగం
- కేరళ రూ.45వేల కోట్లు కోరితే, ఏపీ రూ.26 వేల కోట్లే కోరింది
- గత పాలకుల తప్పిదాలతో జల్ జీవన్ మిషన్ అస్తవ్యస్తం
- పైపులు, బోర్లు వేసి పథకం ఆలోచనకు తూట్లు పొడిచారు
- తాజాగా కేంద్రమంత్రిని రూ.70 వేల కోట్లు కోరాం
- సమగ్ర డీపీఆర్ అందిస్తే.. గడువు పెంచేందుకు కేంద్రం సుముఖం
- తాగునీటి వెతలకు శాశ్వత పరిష్కారం చూపిద్దాం
- జిల్లా యూనిట్‌గా ప్రణాళిక తయారు చేయండి
- మానవతా దృక్పథంతో ప్రజల కోసం సమష్టిగా పనిచేద్దాం
- జేజేఎం వర్క్‌షాప్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ పిలుపు




విజయవాడ (చైతన్య రథం): జల్ జీవన్ మిషన్ పనుల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని, ఇప్పుడున్న నీటి వనరులకు కొత్తరూపు ఇస్తూనే.. కొత్త నీటి వనరుల సృష్టి, నిర్వహణ, సరఫరా విషయంలో పటిష్ట ప్రణాళిక అవసరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను లెమన్ ట్రీ హోటల్లో బుధవారం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే బృహత్తర ప్రణాళికతో కలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. జేజేఎం ప్రణాళికపై అధికార యంత్రాంగం సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు (గ్రీవెన్స్) కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించాలన్నారు. గ్రామీణ ప్రాంత తాగునీటి అవసరాలకు పెద్దపీట వేయాలంటూ.. జన వనరుల లభ్యత, వాటినుంచి పొందాల్సిన ప్రయోజనం, ఇతర అంశాలను నిశితంగా పరిశీలించి శాశ్వత ఫలితాలు అందేలా జేజేఎం పనులు మొదలుపెట్టాలన్నారు.

### ఇప్పటికీ తాగు నీటి కోసం వెతలేనా?

ప్రతి మనిషికి సగటున 55 లీటర్ల మంచినీరు అందించే లక్ష్యంతో 2019లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారని, ఆ ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే కీలక బాధ్యత నెరవేర్చగలిగితే, చాలావరకు ఇతర సమస్యలు తొలగిపోతాయన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉండటానికి మంచినీరు అందడం ప్రధానమన్నారు.

2019లో జేజేఎం పథకం ప్రారంభించే ముందు రాష్ట్రాల తాగునీటి అవసరాలకు సంబంధించి ఎంతమేర నిధులు అవసరమని కేంద్రం అడిగినపుడు.. యూపీ రూ.1.5 లక్షల కోట్లు, ఎంపీ రూ.83 వేల కోట్లు, గుజరాత్ రూ.32 వేల కోట్లు, కేరళ రూ.45 వేల కోట్లు అడిగిందన్నారు. గత ప్రభుత్వ పాలకులు మాత్రం ఏపీకి రూ.26 వేల కోట్లు చాలన్నట్టు ప్రతిపాదనలు పంపి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దీంతో కేంద్రం మొదటి దశలో రూ.4,787 కోట్ల పనులు మంజూరు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో కచ్చితంగా రాష్ట్రవాటాగా మ్యాచింగ్ గ్రాంటు కేటాయించాలనే నిబంధన ఉంటుందని, జేజేఎం పనులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన మ్యాచింగ్ గ్రాంటు కూడా విడుదల చేయకపోవడంతో కేంద్రమిచ్చిన నిధులను సద్వినియోగం కాలేదని డిప్యూటీ సీఎం వివరించారు.

### పథకం ఆశయాలకు తూట్లు పొడిచి బోర్‌వెల్స్‌కు అనుసంధానం

జేజేఎం పనులకు శాశ్వత నీటి వనరులు కీలకం. కాని, గత ప్రభుత్వం రిజర్వాయర్లు, అతిపెద్ద నీటి వనరులపై దృష్టి పెట్టకుండా... భూగర్భ జలలాను బోర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేసిందన్నారు. భూగర్భ జలాలను పెపొందించేందుకు ఈ పథకం అధిక ప్రాధాన్యమిస్తే, గత ప్రభుత్వం మాత్రం రిజర్వాయర్లు,

నీటి వనరులను వినియోగించుకోకుండా బోరు నీటి సరఫరాకు ప్రణాళికలు రూపొందించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 38 మేజర్ రిజర్వాయర్ల ద్వారా 95.44 లక్షల తాగునీటి కుళాయిలను అనుసంధానించాలని, అయితే గత పాలకులు మాత్రం నిబంధనలకు వ్యతిరేకంగా రూ.4వేల కోట్లు ఖర్చు చేసి బోర్ల ద్వారా నీటిని అందించేందుకు పనులు చేపట్టారన్నారు. నీటిని ఎక్కడ నుంచి.. ఎలా తీసుకురావాలి..? ఏ పద్ధతిలో అందించాలనే కనీస అవగాహన లేకుండా ముందుగా గ్రామాల్లో పైపులైన్లు వేసి పథకాన్ని దుర్వినియోగం చేశారన్నారు.

### కేంద్రాన్ని రూ.70 వేల కోట్లు అడిగాం

కొత్త ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సూచనల ప్రకారం జల్ జీవన్ మిషన్ పథకంలో రిజర్వాయర్లు, నీటి వనరుల నుంచి నీటిని ఎంత బలంగా గ్రామాలకు అందించాలనే విషయంలో కసరత్తు చేశామని, ఇటీవల కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ని కలిసినప్పుడు కూడా రాష్ట్ర తాగు నీటి అవసరాల మేరకు, జల్ జీవన్ మిషన్ పథకంలక్ష్యాల మేరకు కనీసం రూ.70 వేల కోట్లు అవసరమని, రాష్ట్రానికి కేటాయించిన నిధులను పెంచాలని కోరానన్నారు. దీనికి కేంద్ర మంత్రి స్పందిస్తూ.. డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సమర్పించాలని కోరారన్నారు. దీనిపై ఇప్పుడు దృష్టి సారించామని, రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరమైన పనులకు సంబంధించిన పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టును జనవరి 2025లోగా రూపొందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్టు పవన్ వివరించారు.

### అమృతధారలో పక్కా ప్రణాళికతో డీపీఆర్

జేజేఎం పనుల పూర్తికి కేంద్రం నిబద్ధతతో పని చేస్తోందని, దీన్ని ఉపయోగించుకొని రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చే బాధ్యత తీసుకోవాలని పవన్ పిలుపునిచ్చారు. శాశ్వతంగా వారి సమస్యను తీర్చేలా మానవతా దృక్పథంలో పనిచేద్దామన్నారు. కేంద్రం నిధులు దుర్వినియోగం కాకుండా లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని, దీనికి అందరి సహకారం అవసరమన్నారు.

### పథకం ఫలాలు అందరికీ అందాలి

తన వ్యక్తిగత అధ్యయనంలో బయటపడిన గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ.. తిరిగి అలాంటి తప్పులు చేయొద్దని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ గొప్ప కలను తీర్చేందుకు అంతా సమష్టిగా పనిచేయాలని అభ్యర్థించారు. కోటి కుటుంబాలను, రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సురక్షిత మంచినీటిని అందించాలనే ధ్యేయంతో ముందుకెళ్లే కార్యక్రమంలో మనసు పెట్టి పని చేద్దామని సూచించారు. గ్రామీణ రక్షిత మంచి నీటి విభాగం ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పరిశుభ్రమైన తాగు నీరు అందించడమేనన్నారు. దీనిపై లోపాలను సరిదిద్ది పథకాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వర్క్‌షాపు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం చీఫ్ ఇంజినీర్ సంజీవరెడ్డి, హరిరామనాయక్, జలవనరుల చీఫ్ ఇంజినీరు వెంకటేశ్వర్లు, అన్ని జిల్లాలనుంచి ఈఈలు, ఎస్ఈలు పాల్గొన్నారు.





# ఆర్ఎంసీ అభివృద్ధికి ప్రణాళిక

- డీపీఆర్ సిద్ధం చేయాలంటూ మున్సిపల్ మంత్రి ఆదేశం
- గాడితప్పిన ఆర్థిక, పాలనా వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం
- ఏడీబీ, అమృత్ 2.0 నిధుల కేటాయింపుల్లో కేంద్రం సానుకూలత
- 2025 ఫిబ్రవరికి పనులను ప్రారంభించి, రెండేళ్లలో పూర్తిచేస్తాం
- చెత్త నుంచి సంపద సృష్టి, డంపింగ్ యార్డ్ లేని నగరాల అభివృద్ధికి కృషి
- ఆర్ఎంసీ కార్యాచరణ ప్రణాళికను సమీక్షించిన మంత్రి నారాయణ



అమరావతి (చైతన్య రథం): ఆదాయం లేకుండా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు స్వీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదన్నది వాస్తవమని, పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, ఎవ్వరినీ ఇబ్బందులకు గురి చేయవద్దని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ సూచించారు. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్ఎమ్‌సీకి చెందిన కార్యాచరణ ప్రణాళిక, 2027 గోదావరీ పుష్కరాల నేపథ్యంలో రూపొందించిన ముందస్తు ప్రతిపాదనలపై కలెక్టరు పి.ప్రశాంతి, రుడా చైర్మన్,స్థానిక శాసనసభ్యులు, మునిసిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిపాదించిన పనులు,ఇంకా చేపట్టవలసిన పనులు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, పన్నుల వసూళ్ల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించామన్నారు. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి గతంలో పన్నులు వెయ్యని ఆస్తులకు పన్నులు వెయ్యడం, అదనపు నిర్మాణాలు చేపట్టినవాటికీ పన్నులు విధించడం ద్వారా ఆదాయం రాబట్టాలన్నారు. గతంలో పన్నులు వెయ్యనివి, పన్నులు వసూలు కాని వాటిపై దృష్టి పెట్టాలన్నారు. గతంలో టీడీపీ హయంలో వాటిపై దృష్టి పెట్టడం వల్ల పన్నులు పెంచలేదని మంత్రి పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు ఆదాయం సమకూర్చే వాటిపై నివేదిక తయారయ్యిందన్నారు.

మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ మాట్లాడుతూ మునిసిపల్ షాపుల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న కొందరు సబ్ లీజుకు ఇచ్చారని వాటికీ సంబంధించి ఆక్షన్ వేయనున్నట్లు తెలిపారు. మురుగు డీసిల్టేషన్ పనులు యాంత్రీకరణ, మన్యువల్‌గా సమాంతరంగా నిర్వహిస్తున్నారన్నారు. సఫాయి కర్మచారి పథకం కింద వాహనాలు సమకూర్చాలని, అందుకు సంబంధించిన లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు.అదే సమయంలో రానున్న 2027 గోదావరీ పుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ల పరిధిలో ప్రతిపాదించిన పనులపై సమగ్రంగా చర్చించామన్నారు.

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా గతంలో ప్రతిపాదించిన పనులను ఫిబ్రవరి నెలలో పునర్‌ప్రారంభించనున్నట్లు తెలిపారు. 70శాతం ఏడీబీ ఋణం, మిగిలిన 30శాతం ప్రభుత్వ గ్రాంటు విడుదల జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 70 శాతం నిధుల కేటాయింపు కోసం ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏడీబీ ముందుగా నిధులు విడుదల చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రానున్న 18నెలల్లో ఆయా పనులు పూర్తి చేస్తామన్నారు.

పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి కోసం అమృత్ 2.0 పథకం కింద రూ.8400కోట్ల కేంద్రం గ్రాంటు ఉండగా, ఇందులో కేంద్రం 36.70 శాతం గ్రాంటు ఇస్తున్నట్లు, మిగిలిన మొత్తాన్ని స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, 15వ ఫైనాన్స్ నిధులను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారి పనులను చేపట్టడం ద్వారా 80శాతం పైగా పనులను రానున్న రెండో ఏళ్ళల్లో పూర్తి చేస్తామన్నారు. గోదావరీ పుష్కరాల నాటికి నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం పన్నులు వెయ్యడం జరిగిందని, నిధులను ఆర్థిక క్రమ శిక్షణ లేకుండా ఖర్చు చేశారని అన్నారు.

గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను, పరిపాలనను గాడిలో పెడుతున్నామని తెలి పారు. ప్రతిఒక్కరికీ 130లీటర్ల త్రాగునీరు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆర్థి కంగా బలోపేతం చేయడానికి అదనపు పన్నులు వెయ్యడం జరగదన్నారు.అసెస్మెంట్ చేయడంతోపాటు, నగరపాలక సంస్థ పరిధిలో రు.79కోట్ల బకాయిలు వసూళ్ళకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

2027 గోదావరీ పుష్కరాల నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రు.1587.80కోట్లతో,కొవ్వూరు డివిజన్ పరిధిలో రూ.280.90కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేశారన్నారు. వీటిపై ముఖ్యమంత్రి సమక్షంలో చర్చించనున్నట్లు తెలిపారు. మరో 15 రోజుల్లో జిల్లాకి చెందిన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

2014లో నిర్వహించిన పుష్కరాల సమయంలో పురపాలక మంత్రిగా ఉండి, 2వేల కోట్ల రూపాయలతో నాలుగు మాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టి, పూర్తి చేశామని గుర్తు చేశారు.ఇప్పుడు మూడు సంవత్సరాల ముందు నుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు డ్రైయిన్స్, అంతర్గత రహదారులు, త్రాగునీరు, మురికి నీరు, వర్షపు నీటి పారుదల వంటి అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో సంబంధిత శాఖల వారీగా సమీక్షించి డిపిఆర్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజలపై భారం పడకూడదనే లక్ష్యంతో 2014-19 మధ్యకాలంలో ఒక్క పైసా కూడా టాక్స్ రూపంలో పెంచలేదన్నారు. పురపాలక సంఘాలకు రు.1500 కోట్ల రూపాయలు టాక్స్ రూపంలో వస్తుందని, అండర్ అసైన్మెంట్, అసైన్మెంట్ కానివి, వాటర్ టాక్స్ సంబంధిత వసూలు కాని పన్నులు ప్రజలు, సంస్థలు చెల్లించడం ద్వారా రు.750కోట్ల ఆదాయం పెరగటంతోపాటు మొత్తం రు.2100కోట్లు ఆదాయం సమకూరిందన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రు.79 కోట్ల బకాయిలు వసూలు చెయ్యాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందులో ప్రైవేటుగా 40కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 9కోట్లు వసూలు చేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల బకాయిలు వసూలు చేసే క్రమంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

పురపాలక సంఘాల అభివృద్దే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో వెళుతున్నామని మంత్రి నారాయణ తెలియచేశారు. చెత్త నుండి సంపద విద్యుత్ ఉత్పాదన దిశగా రాజమహేంద్రవరం, కాకినాడ మధ్య ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. అదే విధంగా కడప, అనంతపురం మధ్య ఒక్క ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు, గూడూరు మధ్య ఏర్పాటు చేసే వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కు 15 రోజుల్లో టెండర్లు కూడా పిలుస్తున్నట్లు మంత్రి చెప్పారు.

ఇప్పటికే గుంటూరు, మంగళగిరి, విశాఖపట్నం వంటి నగరాల్లో వేస్ట్ ఎనర్జీ ప్రాజెక్టులు సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పురపాలక సంఘాల ద్వారా రాష్ట్రంలో ప్రతిరోజు 7 వేల టన్నుల చెత్తను సేకరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పురపాలక సంఘాలకు ఇవ్వాల్సిన రు.3,200 కోట్ల రూపాయల నిధులు ఇవ్వకుండా నిలుపుదల చేయటంతో వాటి అభివృద్ధి కుంటుపడిందన్నారు.

రానున్న జూన్, జూలై మాసాల్లో పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించే దిశగా చర్యలు చేపడతామన్నారు. కోర్టుల్లో కేసులు ఉండటం వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతుందని మంత్రి వెల్లడించారు. ఈ ప్రక్రియపై ఇప్పటికే సంబంధిత అధికారులతో పలు సమీక్షలు నిర్వహించామన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అమరావతిలో రు. 45 వేల కోట్లతో చేపట్టనున్న ఐదు ఐకానిక్ టవర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను త్వరలో ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు.

జిల్లా కలెక్టర్,ఆర్ఎంసీ ప్రత్యేకఅధికారి పి.ప్రశాంతి గోదావరీ పుష్కరాలు, నగరంలో రహదారుల అభివృద్ధి, మురికి నీరు, వ్యర్థాల నుంచి ఆదాయ వనరులు అంశాలపై వివరించగా, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన గార్గ్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతిపాదించిన పనులను వివరించారు.

కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యుడు బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణచౌదరి, ఆర్ ఎమ్‌సీ అధికారులు, రుడా, ఇతర సమన్వయాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు రండి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం
- పత్రిక అందచేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకుడు మండలి వెంకట్రామ్, పవన్ కళ్యాణను ఘనంగా సత్కరించారు. అనంతరం ఈనెల 28, 29 తేదీల్లో విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయనను ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వానించారు. ఈమేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం సాగర సంగమాన్ని ఎకో టూరిజం ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డ మండలంలోని ద్వీప గ్రామం పాత ఎడ్లంకకు కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకత గురించి వివరించారు. వరదల సమయంలో రేవు దాటేందుకు గ్రామస్థులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. అవనిగడ్డలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య కేసు దర్యాప్తు గురించి ఆయనతో చర్చించారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల ఫలితాలను ఆయనకు వివరించారు. నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లో ఎదురుమొండి, గొల్లమంద రోడ్డు మంజూరు చేసినందుకు పవన్ కళ్యాణకు ధన్యవాదములు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో విస్తృత స్థాయిలో సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.





ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్, ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి కుప్పం పర్యటన సందర్భంగా బుధవారం సాయంత్రం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో భువనమ్మను శాప్ చైర్మన్ రవినాయుడు పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో భువనమ్మ కుప్పం బయలుదేరారు.

# కార్పొరేట్‌కు దీటుగా..
# 'బీసీ' సివిల్ సర్వీసెస్ కోచింగ్

## రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత

- బీసీ స్టడీ సర్కిల్‌తోపాటు ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన మంత్రి
- తొలి విడతగా 110 మందికి శిక్షణ
- ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పన
- త్వరలో అమరావతికి శాశ్వత బీసీ స్టడీ సర్కిల్
- 5 ఎకరాల్లో 500ల మందికి శిక్షణనిచ్చేలా భవన నిర్మాణం: మంత్రి సవిత




విజయవాడ (చైతన్య రథం): కార్పొరేట్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్లకు దీటుగా బీసీ యువతకు సివిల్ సర్వీసెస్‌లో శిక్షణ ఇవ్వనున్నట్టు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత తెలిపారు. బుధవారం విజయవాడ, గొల్లపూడిలో తాత్కాలిక బీసీ స్టడీ సర్కిల్ భవనంతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యేలు వసంత వెంకట కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ముందుగా మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. బీసీల అభివృద్ధే ధ్యేయంగా దివంగత ఎన్టీఆర్ పాలన సాగించారని, అందుకే బీసీలు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు బీసీలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. పాలనలో తమలాంటి వారికి ప్రాధాన్యమిస్తూ, పదవులు కట్టబెట్టారన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకోసం రూ.39 వేల కోట్లకుపైగా బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామన్నారు. దీనిలో భాగంగా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అత్యధిక టీచర్ పోస్టులను బీసీ యువత సాధించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

### అమరావతిలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు

యూపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లోనూ బీసీ యువత ఉత్తీర్ణత సాధించి, అత్యధికమంది వెనుకబడిన తరగతివారు ఐఏఎస్‌లు కావాలన్నది సీఎం చంద్రబాబు ఆకాంక్షని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు. 600 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, అర్హత పరీక్ష నిర్వహించగా 110 మంది సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ఎంపికైనట్లు మంత్రి తెలిపారు. బీసీ-ఏ - 17, బీసీ-బీ-24, బీసీ-సీ -2, బీసీ-డీ-18, బీసీ-ఈ-05, ఎస్సీ-20, ఎస్టీ-14, ఈడబ్ల్యూఎస్ కింద 10 మందిని ఎంపిక చేశారన్నారు. వారందరికీ రెసిడెన్షియల్ పద్ధతిలో భోజన, ఇతర వసతి సదుపాయాలు అందించనున్నామన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో శిక్షణా తరగతులు ప్రారంభించామన్నారు. వచ్చే శిక్షణ నాటికి రాజధాని అమరావతి ప్రాంతంలో 5 ఎకరాల విస్తీర్ణంలో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నట్లు తెలిపారు. 500ల మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా భవన నిర్మాణం చేపట్టనున్నామని, రెండేళ్లలో ఈ భవనం అందుబాటులోకి తేనున్నామన్నారు. ఇప్పటికే డీపీఆర్ సిద్ధంచేశామని, సీఎం చంద్రబాబునాయుడు నుంచి అనుమతులు రాగానే నిర్మాణ పనులు చేపడతామని మంత్రి సవిత వెల్లడించారు.

### సీనియర్ ఐఏఎస్‌లతో ప్రత్యేక క్లాసులు

దేశంలోనే ప్రముఖ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిష్ణాతులపైన అధ్యాపకులతో బీసీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కోచింగ్ సెంటర్‌లో తరగతి గదితోపాటు డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్, రీడింగ్ రూమ్, డిస్కషన్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో పాటు మెటీరీయల్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. తనవంతుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మెటీరియల్ అందివ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సివిల్ సర్వీసెస్ శిక్షణనివ్వడంలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారని, ఆయన కూడా వారినికో క్లాసు తీసుకుంటారన్నారు. పలువురు సీనియర్ ఐఏఎస్‌లతోనూ శిక్షణలో అభ్యర్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించనున్నామన్నారు. బీసీ యువత లక్ష్య సాధనే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకుని, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అభ్యర్థులందరూ ఐఏఎస్‌లుగా విజయం సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.





### నవ్యాంధ్ర నిర్మాతలు మీరే...

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, నవ్యాంధ్ర నిర్మాతలు కావాలని ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. సానుకూల దృక్పథంతో ఉంటే విజయం సులభంగా సాధించ వచ్చునని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. నగరాల్లో వచ్చే వారికంటే పల్లెల్లో ఉండే యువత ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లుగా ఎంపికైతే ఆ ప్రభావం రాష్ట్రమంతటా ఉంటుందన్నారు. మరింతమందికి స్ఫూర్తిగా ఉంటారన్నారు. మెయిన్స్‌కి ప్రిపేర్ అయితేనే సులభంగా ప్రిలిమ్స్‌లో విజయం సాధిస్తారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. గడిచిన ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. ఐదేళ్లపాటు ఉద్యోగాల భర్తీలేక రాష్ట్రంలో యువత తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్‌లో ప్రతివారం ఇండియన్ ఎకానమీపై తాను ప్రత్యేక క్లాసు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వెల్లడించారు. లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ డీవీ రావు మాట్లాడుతూ.. సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అద్భుతమైన వసతులు కల్పించిందన్నారు. ఈ అవకాశాలు వినియోగించుకుని అభ్యర్థులు సత్ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కోచింగ్‌కు ఎంపికైన కర్నూలు యువకుడు నవీన్ కుమార్, అనకాపల్లికి చెందిన ధనలక్ష్మి మాట్లాడుతూ, ఎంతో ఖరీదైన సివిల్ సర్వీసెస్ కోచింగ్‌ను పేద కుటుంబాలకు చెందిన తమకు ఉచితంగా అందజేస్తున్న సీఎం చంద్రబాబుకు, మంత్రులు నారా లోకేశ్‌కు, సవితకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వమందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని వెల్లడించారు. అంతకుముందు బీసీ స్టడీ సర్కిల్ భవనంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్, డిస్కషన్ రూమ్, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. కార్యక్రమంలో పలు బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, దేవేంద్రప్ప, రుద్రకోట సదాశివం, చిలకలపూడి పాపారావు, నందం అబద్ధయ్య, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, బీసీ సంఘ నాయకులు కేశన శంకరరావు, సివిల్ సర్వీసెస్ శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ విధానంతో
# సకాలంలో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి

## ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజాన్ని సమీక్షించిన సీఎస్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో సకాలంలో పరిశ్రమలు ఏర్పాటయ్యే విధంగా కృషి చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజాన్ని (ఎస్ఐపిసి,ఎస్ఐపిబి సమావేశాల తర్వాత ఆయా పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ అంశాలపై సకాలంలో తీసుకోవాల్సిన చర్యలు) సీఎస్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో కొన్ని శాఖలకు జిల్లాస్థాయి అధికారి లేనందున జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నోడలు అధికారిగా సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వివిధ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహం మరియు ఎగుమతుల కమిటీ ముందుంచి సకాలంలో ఆయా పరిశ్రమలు, యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎస్ కోరారు.

పరిశ్రమ ఏర్పాటులో డీపీఆర్ స్థాయినుండి యూనిట్ నెలకొల్పే వరకూ నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ కింద ఇకపై ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షించాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సూచించారు. ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనేది ఒక సమర్ధవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్ అని, దీనిద్వారా రాష్ట్రంలో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులను ట్రాక్ చేయుడం, ఎక్కడైనా ఏర్పాటులో అడ్డంకులుంటే సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు దోహదపడుతుందన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాలు ప్రాజెక్ట్ స్థితిని నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించేందుకే గాక జిల్లా పరిశ్రమ కేంద్రాలు ప్రాజెక్ట్ సమాచారం మరియు నవీకరింప చేసేందుకు ఈ ట్రాకర్ విధానంలో అన్ని విధాలా ఉపయోగపడుతుందని సీఎస్ పేర్కొన్నారు. అంతేగాక ఇన్వెస్టర్లు ప్రాజెక్టల పురోగతి చెక్ చేయడానికి ఇన్వెస్టర్లు లాగిన్ అయి పరిశీలించు కోవచ్చని తెలిపారు. ప్రాజెక్ట్ ఏర్పాటులో బాటిల్ నెక్స్ గుర్తించి సకాంలో పరిష్కరించేందుకు, ప్రభుత్వాలకు డేటా ఆధారిత సమాచారాలను అందించి ప్రక్రియలను వేగవంతం చేయడంలో ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టును ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు మానిటర్ చేసి ఎస్ఐపిసి, ఎస్ఐపిబిల ఆమోదం పొందాక సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటయ్యే లా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ పరిశ్రమలు, ఇతర శాఖల అధికారులకు స్పష్టం చేశారు.



రాష్ట్రంలో ఐఅండ్ఐ, ఐటి అండ్ సి, ఫుడ్ ప్రాసెసింగ్, నెడ్‌క్యాప్ తదితర 14 విభాగాలకు చెందిన లైన్ డిపార్టుమెంట్లు ఈ ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఎస్ఐపిబి ఆమోదం పొందాక సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. అంతేగాక వారానికి ఒకసారి దీనిపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో కలక్టర్లు కూడా ఎప్పటికప్పుడు ఈ ట్రాకర్ డాష్ బోర్డును మానిటర్ చేయాలని సీఎస్ ఆదేశించారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఎండి నెడ్‌క్యాప్ కెవిఎస్ చక్రధరబాబు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఆశాఖ జెడి రామలింగేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీసా రెడ్డి సత్యశీలత నిరూపించుకోవాలి

- మదన్‌మోహన్ ఆరోపణలకు ఏ2నే సమాధానం చెప్పాలి
- నైతిక బాధ్యతగా విజయసాయి పదవికి రాజీనామా చేయాలి
- స్వచ్ఛందంగా డీఎన్ఏ టెస్ట్ చేయించుకోవాలి
- దీనిపై వైసీపీ చీఫ్ జగన్‌రెడ్డి స్పందించాలి
- ఎందుకు విజయసాయిరెడ్డిని సస్పెండ్ చేయడం లేదు?
- వాస్తవాలు బయటపడతాయని జగన్‌కు భయమా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



మంగళగిరి, (చైతన్యరథం): వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ప్రజాదర్బార్‌లో మదన్‌మోహన్ చేసిన ఫిర్యాదుకు, ఆరోపణలకు వెంటనే పత్రికాముఖంగా ఆయన సమాధానం చెప్పాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. డీఎన్ఏ టెస్ట్‌కు నిలబడి మదన్‌మోహన్ ఆరోపణలు తప్పని నిరూపించుకోవాల్సిన నైతిక బాధ్యత విజయసాయిరెడ్డిపై ఉందన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ విజయసాయిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణలపై వెంటనే స్వచ్ఛందంగా విచారణ కోరాలన్నారు. గిరిజన మహిళను ప్రలోభపెట్టి రూ.1500కోట్ల విలువైన దేవాదాయ భూములను కొట్టేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి వెంటనే తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలన్నారు. తన భార్యకు అక్రమంగా బిడ్డ పుట్టాడని, ఆ బిడ్డకు డీఎన్ఏ టెస్ట్ చేయించాలని మదన్‌మోహన్ డిమాండ్ చేస్తుంటే విజయసాయిరెడ్డి ఎందుకు నిలబడడం లేదని నిలదీశారు. ఒక ఆదివాసీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశాదని, దేవుడి భూములు కొట్టేశాదని ఆరోపణలు వస్తున్నా విజయసాయిరెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నాడు? అని ప్రశ్నించారు. ఒక రాజ్యసభ సభ్యుడిపై ఇంత తీవ్ర ఆరోపణలు వస్తే పార్టీకి నష్టం కలుగుతున్నా.. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆయనపై చర్యలు తీసుకోవడంలేదు. ఎందుకు పార్టీనుండి సస్పెండ్ చేయడంలేదు? అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డిని సస్పెండ్ చేస్తే తన గండికోట (తాడేపల్లి ప్యాలెస్) రహస్యం, వివేకా హత్య కేసులో తాడేపల్లి ప్యాలెస్ పాత్ర బయట పెడతాడని జగన్‌రెడ్డికి భయమా? అని నిలదీశారు. చిన్న ఆరోపణ వస్తేనే గతంలో నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన వాస్తవం 3సార్లు ఎంపీగా ఉన్న విజయసారెడ్డి గుర్తించాలన్నారు. చంద్రబాబుపై అవాకులు చవాకులు మాట్లాడటం విజయసారెడ్డి మానుకోవాలన్నారు. వీసారెడ్డిపై పోలీసులు కేసు రిజిస్టర్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవనీయమైన పదవిలో ఉండి భారతీయ కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేసి విదేశీయుల ముందు తలదించుకునేలా చేసిన వ్యక్తి విజయసాయిరెడ్డి అన్నారు. తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు బాధ్యతగల ఎంపీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సత్యశీలతను నిరూపించుకోవాలన్నారు. నైతిక విలువలుగల ఎంపీ అయితే తన పదవికి రాజీనామా చేసి విచారణ చేయమని ప్రభుత్వాన్ని కోరాలన్నారు. ఈ రెండు పనులు విజయసాయిరెడ్డి ఎందుకు చేయడంలేదు? తేలుకుట్టిన దొంగలా ఎందుకు మౌనం పాటిస్తున్నారు? విజయసారెడ్డి మౌనం వహిస్తున్నాడంటే మదన్ మోహన్ చేసిన ఆరోపణలు నిజమేనని అనుకోవాలా? మదన్ మోహన్ డీఎన్ఏ టెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తుంటే అతన్ని హైదరాబాద్ నుండి కోల్‌కత్తాకు బదిలీ చేయించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. దీంతో ప్రజాదర్బార్‌కు వచ్చిన మదన్‌మోహన్ మంత్రి లోకేష్‌కు తన గోడు వెళ్లబోసుకున్నాడన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన తన భార్య విజయసాయిరెడ్డి అండతో రూ.20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని, కుంచనపల్లిలో రూ.4 కోట్ల విలువైన విల్లాతోపాటు జగన్ ఇంటి సమీపంలో రూ.3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్‌నగర్‌లో ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని చెప్పాడన్నారు. విజయసాయిరెడ్డితో సంబంధం ఉండటంవల్లే ఆమెకు ఇవన్నీ వచ్చాయని మదన్ ఆరోపిస్తుంటే మౌనం వహించడం ఏంటని వర్లరామయ్య ప్రశ్నించారు. ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి తమ అధినేత చంద్రబాబు, టీడీపీపై విమర్శలు చేయడానికి సిగ్గుండాలన్నారు. ముందు తన కంట్లోని దూలాన్ని తీసుకొని తరువాత ఎదుటి వారి కంట్లో నలుసు కోసం వెతికితే మంచిదని వర్లరామయ్య హితవు పలికారు.

# గంటలో శ్రీవారి దర్శనం!

- టీటీడీలో ప్రయోగాత్మకంగా ఏఐ విధానం అమలు
- నేటినుండి వారంపాటు ప్రొజెక్టర్ ప్రజెంటేషన్
- పాలకమండలి తీర్మానం అమలుకు చైర్మన్ చర్యలు



అమరావతి (చైతన్య రథం): దశాబ్దాల తరబడి తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి వేచిఉండే పరిస్థితికి త్వరలో ముగింపు పలకనున్నారు. చలిగాలులలో పిల్లాపాపలతో కిలోమీటర్ల కొద్దీ క్యూలైన్‌లలో పడరాని కష్టాలు పడుతున్న సామాన్య భక్తులకు ఈ పరిస్థితి త్వర లో కనుమరుగు కానుంది. తిరుమలకు వచ్చిన భక్తులకు కేవలం గంట సమయం లోపుగానే స్వామివారి దర్శనాన్ని కల్పించేం దుకు టీటీడీ పాలకమండలి ఇటీవల చేసిన తీర్మానాన్ని అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు భక్తులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు చర్యలు చేపట్టారు.

శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు చేరుకున్న భక్తులకు మొదటగా వారి ఆధార్ కార్డు నంబర్, ఫేస్ రికగ్నషన్‌తో కూడిన రసీదును అందించేందుకు అందులో వారికి శ్రీవారి దర్శనాన్ని సమయాన్ని సూచిస్తూ డిజి లాకర్ తరహాలో ఒక టోకెన్‌ను ముందుగా అందిస్తారు. ఈ టోకెన్ తీసుకున్న భక్తులు వారికి సూచించిన సమయానికి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోగానే అక్కడ ఏర్పాటు చేసిన ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్ ద్వారా నేరుగా భక్తులు క్షణాల్లో స్కానింగ్ పూర్తిచేసుకుని నేరుగా క్యూలైన్‌కి ప్రవేశించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా కేవలం గంట సమయంలోపుగానే స్వామివారి దర్శనం పూర్తిచేసుకుని ఆలయం వెలుపలకు వచ్చేసే అవకాశం కూడా ఉంటుంది. ఈ టోకెన్లు పొందేందుకు భక్తులకు సరిపడా దాదాపు 30 కౌంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ 30 కౌంటర్‌లతోపాటు ఫేస్ రికగ్నేషన్ చేసేందుకు కూడా ఇదే తరహాలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద మరో 30 స్కానింగ్ ఫేస్ రికగ్నేషన్ ఎంట్రన్స్‌లను కూడా ఏర్పాటు చేస్తారు. ఎక్కడా సిబ్బందితో పనిలేకుండా ఆటోమేటిక్‌గా విమానాశ్రయాలలో ఏవిధంగా అయితే డిజి లాకర్ పద్ధతి అమలు చేస్తున్నారో.. అదే తరహాలో తిరుమల కొండపైనా భక్తులు గంటలు తరబడి వేచిఉండే అవసరం లేకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో కేవలం గంట సమయంలోపుగా శ్రీవారి దర్శనాన్ని భక్తులకు కల్పించేందుకు కావలసిన మౌలిక సదుపాయాలన్నింటిని కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది.

ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానానికి ఈవిధానం అమలుకోసం కావలసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు నాలుగు విదేశీ సంస్థలు ముందుకు వచ్చాయి. ఇప్పటికే టీటీడీలో అమలు చేస్తున్న విధానం భక్తులను దర్శనానికి అనుమతిస్తున్న విధానం టిటిడి పరిస్థితులు రోజుకు తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య, వారినుంచి సేకరిస్తున్న సమాచారం తదితర పూర్తి వివరాల న్నింటినీ సాఫ్ట్‌వేర్ సంస్థలకు టీటీడీ అందించడం జరిగింది.

ఈమేరకు త్వరలో టీటీడీలో అమలు చేయనున్న ఏఐ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రొజెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణులు టిటిడి ఉన్నతాధికారులకు నేటినుండి వారంపాటు ప్రయోగాత్మకంగా ప్రదర్శించనున్నారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఈ అంశంపై టిటిడి ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్యచౌదరి, ముఖ్య భద్రతాధికారి శ్రీధర్ తదితరులతో ఇప్పటికే ఈ విషయమై సమాలోచనలు జరిపినట్లు సమాచారం. వారం రోజుల పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పూర్తి అవగాహన కలిగిన అనంతరం ముందుకొచ్చిన 4 సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఒక ఒప్పందం అనంతరం ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసి మూడు మాసాల్లోగా భక్తులకు ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు.

టీటీడీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం ద్వారా భక్తులకు కేవలం గంట లోపుగా శ్రీవారి దర్శనం కల్పించే నూతన విధానాన్ని అమలు కోసం ఇప్పటికే టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పూర్తి వివరాలను చర్చించినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం టీటీడీలో విజయవంతమైతే.. కేవలం గంట లోపు సామాన్య భక్తులకు సైతం స్వామి వారి దర్శనాన్ని కల్పించిన రికార్డు నెలకొంటుంది.

## కేంద్ర ఆర్థిక మంత్రికి

# లంక దినకర్ వినతిపత్రం

అమరావతి (చైతన్య రథం): ఏపీ ఇరవై సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్ కేంద్ర బడ్జెట్ 2025 -26 సంబంధించి అంశాల కూర్పుపైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఢిల్లీలో కలిసి వినతి పత్రం సమర్పించారు. రాబోయే బడ్జెట్‌లో మూలధన వ్యయం కేటాయింపులు 13.5 లక్షల కోట్లు వరకు అవసరమని, రాష్ట్రాల మూలధన వ్యయం దీర్ఘకాలిక వడ్డీలేని రుణాల కోసం 2 నుండి 2.5 లక్షల కోట్ల మధ్య కేటాయింపు అవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్కిల్ సెన్సెస్ కోసం కేంద్ర ప్రాయోజిత పథకం క్రింద ప్రత్యేక కేటాయింపులు కోరుతూ.. పీఎం గతిశక్తి యోజన అమలుకు మరో 10నుండి 15 లక్షల కోట్లతో రాష్ట్రాలకు మరో అవకాశం కల్పించాలని కోరారు. "పూర్వోదయ' క్రింద ఐదు రాష్ట్రాలకు కనీసం రూ.50 వేల కోట్ల కేటాయింపుతో పీఎం గతిశక్తి యోజన తరహా కేంద్ర, రాష్ట్ర మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రణాళిక బద్ధంగా కేటాయింపులు అవసరమని విన్నవించారు. అమరావతి, పోలవరానికి సహాయం ఇలాగే కొనసాగాలని కోరుతూ.. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా వెనుకబడిన జిల్లాలకు ఏడేళ్లకు మొత్తం రూ.350 కోట్లు సహాయం చేసిన విధంగా ప్రకాశం జిల్లాకూ సాయం అందించాలని ఆర్థిక మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో కోరారు.



చైతన్యరథం

# రక్షణ కల్పించండి

## వైసీపీ దందాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ - వినతులు స్వీకరించిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు

మంగళవారం (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ దౌర్జన్యాలు, వారికి కొమ్ముకాస్తున్న అధికారులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. టీడీపీ కేంద్ర కార్యాయంలో మంగళవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో వైసీపీ ఘాతుకాలపై పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయి. బాపట్ల మండలం కొండుబొట్లకు చెందిన గల్లా కోటేశ్వరరావు సుభాష్ లిక్కర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించి మద్యం పంపిణీ కోసం తమనుండి రూ.30 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఏలూరుకు చెందిన గోనుగుంట్ల వెంకటేశ్వర్లు నేడు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు. తిరిగి డబ్బులు అడుగుతుంటే తమపైనే దౌర్జన్యం చేస్తున్నాడని వాపోయాడు. ఆ డబ్బులు వడ్డీకి తెచ్చి ఇచ్చామని, వడ్డీలు కట్టుకోలేక కుటుంబమంతా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని, తమకు అతని నుండి డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని ఎమ్మెల్సీ బీటీ నాయుడుకి అర్జీ సమర్పించారు.



### కబ్జా చేస్తున్నారు... కాపాడండి

తాను బతుకు తెరువు కోసం కువైట్‌కు వెళ్లానని, ఈలోగా తన స్థలాన్ని కబ్జా చేసేందుకు వైసీపీ రౌడీలు కొవూరి రెడ్డెయ్య, కొవూరి సుబ్బయ్య, కోవూరి శ్రీనివాసులు యత్నిస్తున్నారని అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం కమ్మపల్లెకు చెందిన కొల్లి నాగయ్య ఫిర్యాదు చేశాడు. తమ స్థలాన్ని సర్వేచేసి తమకు దక్కేలా చూడాలని వేడుకున్నాడు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన రామచంద్ర గోదు చెప్పుకుంటూ తన పేరున గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేశారని, అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు.

పొదిలి మండలం కాటూరిపాలెంలో తన జేజినాయన కొనుగోలు చేసిన పొలం తమ పేరుపై ఆన్‌లైన్ చేయమని కోరుతూ ఎమ్మార్వో శ్రీను రూ.1,20,000 లంచం డిమాండ్ చేశాడని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన బోయపాటి వెంకట రామయ్య ఆరోపించాడు. తాను అంధుడినని తాను అంత డబ్బులు చెల్లించుకోలేనని చెబితే కాటూరి శ్రీను, కాటూరి వెంకటేశ్వర్లు, కాటూరి వెంకట నరసయ్యలవద్ద డబ్బులు తీసుకొని తమ పొలానికి వారికి అక్రమంగా పట్టాపాస్ పుస్తకాలు ఇచ్చారని అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

తన భర్త రామాంజనేయులు పొలం పనుల నిమిత్తం వెళుతుంటే డి రాజ్ కుమార్ అనే వ్యక్తి దాడి చేశాడని అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి గ్రామానికి చెందిన శివలక్ష్మి వాపోయింది. అతని నుండి తమ కుటుంబానికి ప్రాణ హాని ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అతను ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని.. అతని అరాచకాలపై విచారించి చర్యలు తీసుకోవాలని ఆమె వేడుకుంది. తాము సాగు చేసుకుంటున్న భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వమని అడిగితే వీఆర్వో సురేష్ రూ. 50 వేలు లంచం డిమాండ్ చేశాడని.. అతను అడిగిన డబ్బులు ఇవ్వలేదని తమ స్వాధీనంలో ఉంది సాగు చేసుకుంటున్న భూమిని అక్రమంగా జగనన్న ఇళ్ల స్థలాలకు కేటాయించారని.. దాంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని అన్యాయంగా ఆక్రమించుకున్నారని.. దానిపై కోర్టుకు వెళ్లగా కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అయినా మున్సిపల్ కమిషనర్ అక్రమార్కులకు కొమ్ము కాస్తూ తమను పట్టించుకోవడంలేదనిఅన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన సయ్యద్ బషీర్ బాషా, ఎన్. ప్రసాద్ రెడ్డి, సి. ప్రభావతిలు గ్రీవెన్స్‌లో నేతల ముందు వాపోయారు.

# పేద రోగుల పాలిట సంజీవని!

- సీఎం చంద్రబాబు చొరవతో వచ్చిన ఎయిమ్స్
- వైద్య రంగానికి ఎన్టీఆర్, చంద్రబాబు కృషి అసాధారణం



తెలుగు ప్రజల అభిమాన నేత ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో 1986లో విజయవాడకు హెల్త్ యూనివర్సిటీ తెచ్చారు. అప్పటికి అమెరికాలో ఉన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ కాకర్ల సుబ్బారావును స్వదేశానికి రప్పించి హైదరాబాద్‌లోని నిజామ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)కు డైరెక్టర్‌గా నియమించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కే తలమానికంగా తీర్చిదిద్దారు. జిల్లాకొక మెడికల్ కాలేజీ చొప్పున 23 వైద్య కళాశాలలతో పాటు నవ్యాంధ్రకు ఎయిమ్స్‌ను తెచ్చిన ఘనత విజనరీ సీఎం చంద్రబాబుదే.

### చంద్రబాబు కృషి ఫలితమే మంగళగిరి ఎయిమ్స్

చంద్రబాబు కృషితోనే రాష్ట్రంలో ఎయిమ్స్ ఏర్పాటుకు కేంద్రం ముందుకొచ్చింది. ఆసుపత్రి నిర్మాణం కోసం 193 ఎకరాల భూమి, ఇతర వసతులను నాటి టీడీపీ ప్రభుత్వం సమకూర్చింది. 960పడకల సామ ర్థ్యంతో ఏర్పాటుచేసిన ఎయిమ్స్‌తోపాటు దానికి అనుబంధంగా మెడికల్ కళాశాల తెచ్చిన ఘనత కూడా ఆయనదే. టీడీపీ ప్రభుత్వ సహకారంతో 2015డిసెంబర్‌లో ఆసుపత్రి నిర్మాణపనులు ప్రారంభించారు. నిర్మాణానికి రూ.1,618కోట్ల కేంద్రం వ్యయం చేయగా 2019 మార్చి 12నుంచి వైద్య సేవలు ప్రారంభమయ్యాయి.

నేడు పేదలకు అతి తక్కువ ధరకే ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్యం అందుతోంది. చుట్టుపక్కల జిల్లాల నుంచి ఎయిమ్స్‌కు వచ్చే వారి సంఖ్య నానాటికి పెరుగుతోంది. డిసెంబర్ 1 నుంచి నేటి వరకు 18 రోజుల్లో 38,000 మంది అవుట్ పేషెంట్లకు వైద్యం అందించిన ఘనత ఎయిమ్స్‌ది. ఇప్పుడు సగర్వంగా మొదటి స్నాతకోత్సవం జరుపుకున్న సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎయిమ్స్ అభివృద్ధి కోసం మరో 10 ఎకరాల భూమిని కేటాయించారు. 2024-25బడ్జెట్‌లో ఎన్నడూ లేని విధంగా వైద్య, ఆరోగ్యశాఖకు రూ.18,421కోట్లు కేటాయించడం ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియచేస్తుంది.

### జగన్ హయాంలో నీటి సరఫరా లేక ఎయిమ్స్‌లో వైద్య సేవలకు ఆటంకం

ఎయిమ్స్‌కు నీటి సమస్య రాకూడదనే ముందు చూపుతో చంద్రబాబు 2017లో కృష్ణా నీటిని సరఫరా చేసేందుకు రూ.10 కోట్ల విలువైన ప్రాజెక్టుకు అనుమతిచ్చారు. అలాగే ఆసుపత్రి నిర్మాణానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని పాలనా పరమైన అనుమతులు కల్పించారు. కానీ కేవలం చంద్రబాబు తీసుకొచ్చారనే అక్కసుతో రోజుకి 2000మందికి పైగా అవుట్ పేషెంట్లకు వైద్యం అందిస్తున్న ఎయిమ్స్‌ని జగన్‌రెడ్డి అనేక ఇబ్బందుల పాల్జేసాడు.ఆరోగ్యశ్రీతో వైద్య విప్లవం తెచ్చేస్తున్నామని చెప్పిన జగన్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్న ఎయిమ్స్‌కు నీళ్లివ్వకపోవడం, ఆసుపత్రికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు సృష్టించడం సిగ్గుచేటు.

### జగన్ పాలనలో అంపశయ్యపై ఆరోగ్య రంగం

2014-2019 మధ్య చంద్రబాబు పాలనలో నీతి ఆయోగ్ ర్యాంకింగ్స్‌లో వైద్య ప్రమాణాల్లో ఏపీ దేశంలోనే 4వ స్థానంలో నిలవగా జగన్‌రెడ్డి పాలనలో 10వ స్థానానికి దిగజారింది. ఇది రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల జగన్ నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రతిపక్ష హోదా కూడా రాని స్థాయిలో ప్రజలు కూర్చోబెట్టినా జగన్మోహన్‌రెడ్డికి సిగ్గు రావడం లేదు. వైసీపీ సిద్ధాంతమైన అబద్ధాలనే పదే పదే చెబుతూ మరింత దిగజారిపోతున్నాడు.

ఐదేళ్లలో వైద్యరంగాన్ని,మెడికల్‌కాలేజీల నిర్మాణాన్ని గాలికొదిలేసి అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా కాని చంద్రబాబు ప్రభుత్వంపై జగన్‌రెడ్డి విషం చిమ్మడం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే. 17 మెడికల్ కళాశాలలు తెస్తానని ఊరువాడా డప్పు కొట్టి ఐదేళ్లలో కేవలం ఐదు కాలేజీలు తేగలిగాడు. అవి కూడా అసంపూర్ణనిర్మాణాలతో అయోమయావస్థలో ఉన్నాయి. మిగిలినవి పునాదులు కూడా దాటలేదు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లను కన్వీనర్ (మెరిట్) కోటాలోనే భర్తీ చేస్తున్న విధానానికి తిలోదకాలిచ్చి ఏబీసీ కేటగిరీలుగా విభజించి సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో సీట్లు అమ్ముకున్న జగన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది.

### జగన్ రెడ్డీ.. కేంద్రం ఇచ్చిందెంత? నువ్వు చేసిన ఖర్చెంత?

మెడికల్ కళాశాలల నిర్మాణానికి జగన్‌రెడ్డి చెప్పిన వ్యయం రూ.8,480 కోట్లు. ఇందులో రూ.3,672 కోట్లు నాబార్డు రుణంగా ఇచ్చింది. కేంద్రం రూ. 975 కోట్ల వరకూ ఇచ్చింది. ఇవి కాకుండా కళాశాలల నిర్మాణానికి ఆరోగ్యశ్రీ నిధులమళ్లింపు అదనం. ఇంతా చేస్తే జగన్‌రెడ్డి హయాంలో జరిగిన పనులూ అంతంత మాత్రమే. కేవలం రూ.2,125 కోట్ల విలువైన పనులు చేసి చేతులు దులుపుకున్న జగన్‌రెడ్డి కాంట్రాక్టర్లకు రూ. 1,451 కోట్లు మాత్రమే చెల్లించి రూ. 674 కోట్ల బిల్లులు బకాయిలు పెట్టిపోయాడు.

అంటే నాలుగేళ్లలో 25శాతం పనులు కూడా చేయకపోగా కాంట్రాక్టర్లకు 16శాతం బిల్లులే చెల్లించాదన్నమాట. దీన్నిబట్టి వైద్య రంగం, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందించడంపై జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

### బడుగుల వైద్య కలను చిదిమేసిన జగన్ రెడ్డి

2019 నాటికే అందుబాటులో ఉన్న మెడికల్ కళాశాలల పీజీ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన రూ. 700 కోట్ల నిధులనూ కొత్త కాలేజీల నిర్మాణానికి మళ్లించిన జగన్ రెడ్డి ఎంబీబీఎస్ విద్యార్థులకు అన్యాయం జరిగిపోతోందని మొసలి కన్నీరు కార్చుతున్నాడు. పీజీ సీట్ల కోసం కేటాయించిన నిధులను వాటి కోసమే వాడకపోతే ఆ సీట్లు పోతాయన్న విషయం తెలిసీ అడ్డదిడ్డంగా ముందుకెళ్లింది నువ్వు కాదా జగన్ రెడ్డీ?

పీజీ సీట్లు రాకపోయినా ఫర్వాలేదు, ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే వస్తే చాలనుకున్నాడో లేక 30 ఏళ్లు ఉండేది మనమేలే, ..మనల్నెవరు అడుగుతారులే అనుకున్నాడేమో మరి!

### ఇదీ వాస్తవం:

2023-24లో అనుమతి పొందిన విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, పిడుగురాళ్ల, మచిలీపట్నం మెడికల్ కళాశాలల్లో అడ్మిషన్లకు అయిష్టంగానే ఓకే చెప్పిన జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) ఆ తర్వాత పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందులల్లో కళాశాలల నిర్మాణాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేసింది. జగన్ హయాంలో క్షేత్రస్థాయిలో భవనాల నిర్మాణాలే పూర్తికాలేదు. కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు. వైద్య సిబ్బంది నియామకాలపై దృష్టి పెట్టలేదు.

ఈ క్రమంలో పులివెందుల, పాడేరులో చెరో 50 సీట్ల భర్తీకి ఆమోదం తెలుపుతామని అయితే ఇందుకు ఏపీ ప్రభుత్వం అండర్ టేకింగ్ ఇవ్వాలని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. పాడేరు కళాశాల నిర్మాణానికి మొత్తం ఖర్చు కేంద్రం భరిస్తున్నందున అండర్ టేకింగ్ ఇవ్వాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వం పులివెందులలో నిర్మాణాలు పూర్తికానందున అండర్ టేకింగ్ ఇచ్చే పరిస్థితి లేకపోయింది. ఈ వాస్తవాలను తన విషపు రాతలు, అబద్ధపు ప్రచారాలతో కప్పిపుచ్చే ప్రయత్నాలు చేయడం జగన్‌రెడ్డి దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా నిలుస్తోంది. తనకు ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదంటే వాస్తవాలు తెలుసుకుని తప్పులు దిద్దుకోకపోగా అవే అబద్ధాలతో ముందుకెళుతున్న జగన్ రెడ్డికి ఈసారి ఆ 11 సీట్లు కూడా డౌటే.

- సౌజన్య బొర్రా, అనలిస్ట్

## రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి : కోళ్ల లలిత కుమారి

● ప్రజల ఆస్తులే రక్షణే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు



శృంగవరపుకోట (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 6 2024 నుండి జనవరి 8 2025 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎల్.కోట మండలం రంగారాయపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సులో శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. గ్రామస్థాయిలో భూమి తగాదాలు, రీసర్వే అవకతవకలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామంలో రోజుకు ఒకసారి సమావేశాలు జరుగుతాయి. చిన్న గ్రామాల్లో ఒక పూట, పెద్ద గ్రామాల్లో రోజంతా ఈ సభలు నిర్వహించబడతాయి. తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ మండల సర్వేయర్ వంటి అధికారులు సమావేశాల్లో పాల్గొంటారు. అవసరమైతే ఇతర శాఖల అధికారులను కూడా పిలుస్తారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారన్నారు. గత ప్రభుత్వంలో భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సభల ద్వారా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల డాక్యుమెంట్లు, ధరఖాస్తులు తీసుకురావాలని, రశీదు ఇవ్వబడుతుందని చెప్పారు. 45 రోజుల్లో సమస్యల పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. సభల అనంతరం రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ టీం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం పరిశీలించి నివేదిక అందజేస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు,గ్రామ పెద్దలు,ప్రజలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కలవరపెడుతున్న అల్పపీడనం



నరసన్నపేట (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడుతున్న వరుస తుపాన్లు సిక్కోలు అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.. ఈసారి వాతావరణం అనుకూలించి పంట బాగా పండిందని భావించిన తరుణంలో ఒకదాని తర్వాత మరొక అల్పపీడనం వెంటాడుతోంది. పదిరోజుల కిందట వచ్చిన తుపానుతో వరి పంట దెబ్బతిన్న పరిస్థితుల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయాన తాజాగా మరో అల్పపీడనం రైతులను కలవరపెడుతోంది. వరి కోతలు జోరందుకున్న సమయంలో వాతావరణంలో ఆకస్మిక మార్పులతో కల్లాల వైపు పరుగులు పెడుతున్నారు. బుధ, గురువారాల్లో వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలతో చేతికొచ్చిన పంటను భద్రపరుచుకునేందుకు అవస్థలు పడుతున్నాడు. 2.19 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ: జిల్లాలో ప్రస్తుతం 6,02,542 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి కోతలు పూర్తి కాగా, అందులో 2,79,082 మెట్రిక్ టన్నుల మేర నూర్పిడి పూర్తయ్యింది. మిగిలిన దానిలో అధికశాతం కుప్పల రూపంలో ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు పౌరసరఫరాల శాఖ 2,19,665 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. సన్నరకం ధాన్యం కొనుగోలు లేక ఆరుబయటే పడి ఉన్నాయి. వీటి ధర ఎక్కువగా ఉండటంతో వ్యాపారులకు రైతులు విక్రయిస్తున్నారు. అల్పపీడన ప్రభావం మంగళవారం నుంచే కనిపించింది. ఉదయం ఆకాశం మేఘావృతమై గాలులు వీచాయి. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. దీంతో ప్రజలు చలికి బయటకు రాలేకపోయారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా జల్లులు ప్రారంభమయ్యాయి. తుపాను దృష్ట్యా రైతులు కోతలువాయిదా వేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కోసిన పంటను కుప్పలుగా ఉంచాలన్నారు. వర్షాలకు తడిసిపోకుండా ఉండేందుకు ఆయా మండలాల పరిధిలో వంద పరదాలు అందుబాటులో ఉంచారు. అవసరమైన వారు తహసీల్దారుకు తెలిపితే రైతు సేవా కేంద్రాల వద్ద పరదాలు అందజేస్తారు.

## కెనడాలో విశాఖ విద్యార్థి మృతి

విశాఖ (చైతన్యరథం): ఉన్నత చదువుల కోసం కెనడా వెళ్లిన విశాఖ జిల్లా గాజువాకకు చెందిన ఫణికుమార్ మృతి చెందారు. కెనడాలో ఎంఎస్ చేస్తున్న ఫణికుమార్.. తన గదిలో నిద్రలోనే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబసభ్యులకు రూమ్ మేట్స్ సమాచారం ఇచ్చారు. ఫణికుమార్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేలా సాయం చేయాలని విశాఖ ఎంపీ శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ను కుటుంబసభ్యులు కోరుతున్నారు.

## విశాఖలో త్వరలోనే హెలికాప్టర్ మ్యూజియం



ఆర్కే బీచ్‌రోడ్డులో 'యుహెచ్-3హెచ్' హెలికాప్టర్ మ్యూజియం పనులు జనవరి నెలాఖరుకు పూర్తవుతాయని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్‌తో కలిసి ఆయన మ్యూజియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విశాఖ పర్యాటక రంగానికి ఈ హెలికాప్టర్ మ్యూజియం మరో అదనపు ఆకర్షణగా నిలుస్తుందన్నారు. పనులు వేగంగానే జరుగుతున్నాయని, ఎక్కడా రాజీ పడవద్దని ఇంజనీరింగ్ అధికారులకు సూచించామన్నారు. ఆ తరువాత సిరిపురం జంక్షన్‌లోని మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవన నిర్మాణాన్ని కూడా ఇద్దరూ పరిశీలించారు. దీనిని కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి రెండింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ప్రారంభింపజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బలరామరాజు, ఈఈలు సుధీర్, దుర్గాప్రసాద్, ఏఈ కార్తీక తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు టార్పాలిన్ కవర్లు పంపిణీ



విజయనగరం (చైతన్యరథం): బుధవారం సాయంత్రం విజయనగరం రాకోడులో రైతులకు ఎమ్మెల్యే అదితి గజపతిరాజు టార్పాలిన్ కవర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమానికి కృషి చేస్తుందని చెప్పారు. రైతులు దళారులకు దాన్యం అమ్మకాలు చేయవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఇవ్వాలని ఆమె కోరారు. వ్యవసాయ పౌరసరఫరాలు పంచాయతీ అధికారులు గ్రామాల్లో రైతులుకు అందుబాటులో ఉండి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించడంలో సహకారం అందించాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడిఎ వీటి రామారావు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండవ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

జిల్లాలో ఏకైక మేజర్ ఇరిగేషన్ నీటి ప్రాజెక్టు అయిన తాండవ రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీల (డీసీ) ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మొత్తం ఐదు కమిటీల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఎన్నికయ్యారు. దీంతో ప్రాజెక్టు చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు టీడీపీ మద్దతుదారులే ఎన్నిక కావడం ఖాయమైంది. తాండం జలాశయం పరిధిలో మొత్తం 24 నీటి సంఘాలకుగాను 16 సంఘాలు అనకాపల్లి జిల్లాలో, 11 సంఘాలు కాకినాడ జిల్లా పరిధిలో ఉన్నాయి. వీటికి ఇటీవల ఎన్నికలు నిర్వహించగా డైరెక్టర్లతోపాటు అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదు డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. వీటిల్లో మూడు అనకాపల్లి జిల్లా పరిధిలో, రెండు కాకినాడ జిల్లా పరిధిలో వున్నాయి. అనకాపల్లి జిల్లా పరిధిలోని డీసీలకు తాండవ డీఈఈ కార్యాలయంలో, కాకినాడ జిల్లా పరిధిలోని డీసీలకు కోటనందూరులో ఎన్నికలు నిర్వహించారు. తాండవ డీఈఈ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలకు నర్సీపట్నం ఆర్డీవో వీవీరమణ, అనకాపల్లి ఆర్డీవో షేక్ అలీషా, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మోహనరావు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. 16 నీటి సంఘాల అధ్యక్షులు తమలో నుంచి డీసీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డీసీ-1 అధ్యక్షుడిగా పారుపల్లి వరహాలబాబు, ఉపాధ్యక్షుడిగా అప్పన్న కన్నాలుదొర (దివాణం), డీసీ-2 అధ్యక్షుడిగా మేరపురెడ్డి జోగిబాబు, ఉపాధ్యక్షుడిగా లాలం గోవింద్, డీసీ-3 అధ్యక్షుడిగా లోకవరపు పుల్లయ్యనాయుడు, ఉపాధ్యక్షురాలిగా పల్లెల దేవి ఎన్నికయ్యారు. కాకినాడ జిల్లాకు సంబంధించి డీసీ-4 అధ్యక్షుడిగా కరక సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా చింతకాయల సురేశ్‌కుమార్, డీసీ-5 అధ్యక్షుడిగా షేక్ బడే సాహెబ్, ఉపాధ్యక్షుడిగా ఇటంశెట్టి రమణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 21వ తేదీన ప్రాజెక్టు కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక జరుగుతుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ-4 అధ్యక్షుడు కరక సత్యనారాయణను ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవికి ఎంపిక చేసినట్టు తెలిసింది. అయితే స్పీకర్ అయ్యన్నపాత్రుడు తుది నిర్ణయం తీసుకోవాల్సి వుందని టీడీపీ నేతలు చెబుతున్నారు.



## చంద్రబాబు ఏదైనా గొప్పగా చేస్తారని వైసీపీ నేత కితాబు




గూడెంకొత్తవీధి (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. చంద్రబాబు చేపట్టిన కార్యక్రమానికి వైకాపా నేత కితాబు ఇచ్చారు. గూడెంకొత్తవీధి మండలం సంకాడ పంచాయతీలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ టి.రామకృష్ణ ఈ సదస్సుకు హాజరై ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సదస్సుకు వచ్చిన గూడెంకొత్తవీధి జడ్పీటీసీ మాజీ సభ్యుడు, వైకాపా సీనియర్ నేత మామిడి చంద్రరావు ముఖ్యమంత్రి సందేశానికి స్పందించి చంద్రబాబునాయుడు ఏం చేసినా గొప్పగా చేస్తారన్నారు. తహసీల్దార్ అందరికీ అర్థమయ్యేలా వివరించారని పేర్కొన్నారు. వృద్ధుడైనా.. నీరసంగా ఉన్నా సదస్సుకు హాజరై స్పందించినందుకు చంద్రరావును తహసీల్దార్ రామకృష్ణ తన కుర్చీలో కూర్చోబెట్టి సదస్సు మొత్తం ఆయన ఆధ్వర్యంలోనే నిర్వహించారు. ఉప ఎంపీపీ లోత దేముడు, స్థానిక సర్పంచి నాగులమ్మ, కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ సమక్షంలో పార్టీలోకి చేరికలు

●వైసీపీని వీడిన చెల్లూరు పంచాయితీ 4,7,10,15 వార్డు మెంబర్లు



మండపేట (చైతన్యరథం): రాయవరం మండలం, చెల్లూరు గ్రామపంచాయితీ 4వ వార్డు మెంబరు లంకలపల్లి సూర్యకుమారి శ్రీనివాస్, 7వ వార్డు మెంబరు దొండపాటి మేరికమల లక్ష్మణరావు, 10వ వార్డు మెంబరు బొక్కా సత్యనారాయణ, 15వ వార్డు మెంబరు కుమారి కురుపూడి లీలాదేవిలు చెల్లూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రు రాజు ఆధ్వర్యంలో బుధవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం చెల్లూరు గ్రామానికి చెందిన కురుపూడి రాజుగారి జ్యోతిష్య శిరోమణి అవార్డు వచ్చిన సంధర్భంగా వారికి ఎమ్మెల్యే వేగుళ్ళ చేతులమీదిగా దుశ్శాలువాతో సత్కరించి, అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవు శ్రీను, మోరంపూడి రాజ్ కుమార్, కొప్పిశెట్టి సత్యనారాయణ (డ్రైవర్ శ్రీను), కురుపూడి నాగరాజు, దార్ల రమేష్, కాదా శ్రీను, బవిరిశెట్టి అప్పారావు, పసల విధ్యాధర్, కొమ్ము సత్తిబాబు, తదితర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లోని ప్రతిభను ప్రోత్సహించండి

● రాజేమహేంద్రవరంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం



దివ్యాంగుల పట్ల సానుభూతిని చూపించడం కాదని వారిలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించి వారికి భవిష్యత్‌ను ఇవ్వాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. రాజమహేంద్రవరం గేదెల నూకరాజు కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ సభకు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు సామాజిక భద్రత పెన్షన్ కింద ఇంటి వద్దే రూ.6 వేలు ప్రతినెలా అందిస్తుందని.. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ప్రతి సోమవారం నిర్వ హించే పీజీఆర్ఎస్‌కు మెకనైజ్డ్ బ్యాటరీ ట్రైసైకిల్స్, ట్రైసైకిల్స్ ,దివ్యాంగుల చైర్స్ కోసం ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నాయని చెప్పారు. జిల్లాలో దివ్యాంగుల కోసం పనిచేస్తున్న జియోన్,పలుకు, సంకల్పం ఫస్ట్, కన్నా వంటి సంస్థల భాగస్వామ్యం స్ఫూర్తిదాయకమన్నా రు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గత ప్రభుత్వం జియోన్ సంస్థకు సంబంధించి దివ్యాంగుల ఆశ్రయాన్ని ఖాళీ చేయించడం అన్యాయమన్నారు.జిల్లా కలెక్టర్ వారికి తగు న్యాయం చేయాలని కోరారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ సమాజంలో విభిన్న ప్రతిభావంతుల కు సహకరించాలన్నారు. దివ్యాంగులకు అవ కాశం ఇస్తే ఏదైనా సాధిస్తారన్నారు. అనం తరం విభిన్న ప్రతిభావంతులను సత్కరించి జ్ఞాపిక అందించారు.కన్నా ఆశ్రయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గంధి శకుంతలాదేవిని కలెక్టర్ ప్రశాంతి,ఎమ్మెల్యేలు సత్కరించారు.తొలుత కన్నా ఫౌండేషన్, ధవళేశ్వరం పలుకు సంకల్ప పాఠశాల విద్యార్థుల నృత్య పదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అ?ధికారులు పాల్గొన్నారు.



ఏడు శనివారాల దేవుడిగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వాదపల్లి వేంకటేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డీ, ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కంఠంశెట్టి శ్రీనివాస్,రెడ్డీ రామకృష్ణ, ఎపుగంటి వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి

●నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెరిగేలా నాణ్యమైన దిగుబడికి రైతులు కృషి చేయాలి

●రైతులు మామిడి నాణ్యత పెంచితే ఎయిర్ కార్గో సేవలు కూడా అందుబాటులోకి తెస్తాం

●రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి



నూజివీడు (చైతన్యరథం): నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ సౌకర్యాల ఏర్పాటుపై రైతులు, వ్యాపారస్తులు, అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ... నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పధకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట కు రైతులు కృషి చేయాలనీ మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు.

థమామిడి రైతుల ఆర్థికాభివృద్ధికి, పంటకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన "ఎయిర్ కార్గో" సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకమునకు పర్యావరణ అనుమతులు రావలసి ఉందని, వాటిని సాధించి త్వరలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను, ఫుడ్ పార్క్‌ను నూజివీడు ప్రాంతంలో ఏర్పాటుచేసి, నూజివీడు ప్రాంతానికి బంగారు భవిష్యత్తును అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ప్రతీ ఇంటిలోనూ ఒక పారిశ్రామికవేత్తను రూపొందించేలా నూతర పారిశ్రామిక విధానాన్ని తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్యావేణి, ఈఈ శ్రీనివాసరావు, నూజివీడు ఆర్డీఓ ఎం.వాణి, ఉద్యానవన శాఖ అదనపు డైరెక్టర్ హరనాథరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సీతామహాలక్ష్మీ, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, వ్యాపారాలు మార్కెట్ యార్డులో మామిడి రైతులకు కల్పించిన సౌకర్యాలపై హర్షం వ్యక్తం చేశారు.

## అముడా చైర్మన్‌గా అల్లాడస్వామినాయుడు ప్రమాణస్వీకారం



అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు (సోంబాబు) పదవీ ప్రమాణస్వీకార మహెూత్సవ కార్యక్రమం బుధవారం ఉత్సహంగా సాగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి అముడా చైర్మన్ అల్లాడస్వామి నాయుడుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి, టీడీపీ పొలిట్యూరోసభ్యులు యనమల రామకృష్ణుడు, కార్మికశాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు యళ్ళ దొరబాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉత్సాహానికి దోహదం చేస్తాయి



నందిగామ (చైతన్యరథం): ఈ నెల 20,21,22 వ తేదీలలో నందిగామ ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళల కళాశాలలో ఉభయ కృష్ణ జిల్లాల నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళల ఆటల పోటీలు జరగనున్న నేపథ్యంలో కళాశాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కొరకు కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌కి గండేపల్లి సెంట్ని ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ...

క్రీడలు విద్యార్థినుల మానసిక ఉత్సాహానికి చాలా దోహదపడతాయని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో మహిళలు అన్ని రంగాలలోనూ క్రీడలలోనూ ముందుంటున్నారని తెలియజేస్తూ ఇటువంటి ప్రోత్సాహాలకు దాతల సహకారం నిజంగా అభినందనీయమన్నారు. ఈ క్రీడల ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కొరకు ముందుకు విచ్చేసి 50 వేల రూపాయలను అందజేసిన సేంతిని గ్రూప్ ఆఫ్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు కాకాని వెంకటరత్నం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి విధేయుడిగానే పనిచేస్తా : కొనకళ్ల

◆ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణపై నారాయణ స్పందన

◆ జోగి రమేష్‌తో నాకు ఎలాంటి సంబంధాలు లేవని స్పష్టం



వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌తో కలిసి విగ్రహావిష్కరణలో పాల్గొన్న వివాదంపై టీడీపీ నేత ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు వివరణ ఇచ్చారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి ద్రోహం చేసే పని తానెప్పుడు చేయనని, పార్టీకి తానెప్పుడు విధేయుడిగానే పని చేస్తానని చెప్పారు. మాజీ మంత్రి జోగి రమేష్‌తో తనకు ఎటువంటి సంబంధాలు లేవని, విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఘటన యాధృచ్ఛికంగా జరిగిందని చెప్పారు. గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ ఆహ్వాన కమిటీ వాళ్ల ఆహ్వానం మేరకే తాను ఆ కార్యక్రమానికి వెళ్లానని, జోగి రమేష్ వస్తున్నారన్న సమాచారం తనకు ఏ మాత్రం తెలియదని.. తాను అక్కడకు వెళ్లిన తర్వాత జోగి రమేష్ వచ్చారని కొనకళ్ల నారాయణరావు వివరించారు.

గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వివాదం చేయకూడదన్న ఉద్దేశంతోనే జోగి రమేష్ వచ్చినా ఆ కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. దీనిపై సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను ఖండిస్తున్నామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అన్ని విషయాలు వివరిస్తానని కొనకళ్ల నారాయణరావు స్పష్టం చేశారు. రేషన్ బియ్యం కేసులో పేర్ని నానిని కాపాడాల్సిన అవసరం కూటమి నేతలకు లేదన్నారు. పేర్ని నాని అనే వ్యక్తి మాకు అజాత శత్రువు అని, ఆయన చేసిన తప్పుకు శిక్ష అనుభవించకతప్పదని అన్నారు. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని దోచుకుతిన్న వ్యక్తి పేర్ని నాని అని, పక్కదారి పట్టించిన బియ్యానికి డబ్బులు కట్టినంత మాత్రాన కేసు నుండి బయటపడలేరని కొనకళ్ల నారాయణరావు అన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



మచిలీపట్నం (చైతన్యరథం): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం, పోతేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యల పరిష్కారం కోసం ఆ గ్రామంలోని సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను చేపడుతోందని, ఈ క్రమంలో ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలోని ప్రతి గ్రామంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే విధంగా మీ భూమి మీ హక్కు పేరుతో రెవిన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. గత ప్రభుత్వంలోని పాలకులు వారి ఇష్టారాజ్యంగా భూ సరిహద్దులను మార్చేసి అవకతవకలకు పాల్పడ్డారన్నారు. వాటన్నిటిని సరిచేసే క్రమంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి పెట్టిన ఐదు సంతకాల్లో రెండవ సంతకంతో భూ హక్కు చట్టాన్ని రద్దు చేశారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రతి రెవిన్యూ గ్రామ పరిధిలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. పోతేపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు నిర్మించడంతో పాటు గుంతలతో పాడైపోయిన రోడ్లన్నీ కూడా మరమ్మతులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సెంటు భూమి ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 1.80 లక్షలు మాత్రమే ఇచ్చేవారని అవి ఏ విధంగాను సరిపోక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం లబ్దిదారులకు రూ. 2.50 లక్షలను మంజూరు చేస్తుందని, దానితోపాటు అవసరమైన వారికి బ్యాంకు ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

పోతేపల్లిలో జూవెలరి పార్క్ ఏర్పాటుతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణంతో పాటు అనుబంధ పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు కల్పనతో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతంలో తాగునీరు, డ్రైనేజ్ సమస్య ఉందని, త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. పోతేపల్లె నుంచి పెదపట్నం గ్రామం వరకు నీటి సమస్యను అధిగమించేందుకు నేరుగా కృష్ణానది నుంచి పైపులైను నిర్మాణం లేదా ఈ ప్రాంతంలో ఒక పెద్ద చెరువును నిర్మించి నిరంతర నీటి సరఫరాకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, తహసిల్దార్ మధుసూదన రావు, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు లంకే శేషగిరిరావు, లంకె నారాయణ ప్రసాద్, తలారి సోమశేఖర్, మధు, ఆంజనేయులు, కుంచె నాని, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

● ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరిన ప్రజలు



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏటి అగ్రహారంకు చెందిన ప్రజలు ఎమ్మెల్యేను కలిసి "రోడ్డు విస్తరణ పేరుతో గత వైసీపీ ప్రభుత్వం నాయకులు, మునిసిపల్ అధికారులు" అవినీతికి పాల్పడి ప్రజల నుండి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారని, దీనికి సాక్ష్యం "మెయిన్ రోడ్డు అష్ట వంకరలు" తిరగటమేనని, రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తమ ఇళ్ళకి అవసరం లేకపోయినా మార్కింగ్ వేశారని, అసలు ఈ రోడ్డుకు ఒక వైపు ప్రభుత్వ స్థలం ఉన్నా కూడా డబ్బుల కోసం దానిని వదిలేసి, విస్తరణ పేరుతో ఇళ్ళని కూల్చారని ఫిర్యాదు చేశారు. దీనిపై గత వైసీపీ ప్రభుత్వ నాయకులు, మునిసిపల్ అధికారుల అవినీతి మీద సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అనంతరం పార్టీ నేతలతో పార్టీ సభ్యత్వ నమోదు, అదేవిధంగా స్థానిక ప్రజాసమస్యలపై సమావేశం నిర్వహించి, డివిజన్లలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా విషయాల్లో అవాంతరాలు ఏమైనా ఏర్పడితే వెంటనే స్పందించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొంతమంది పెన్షన్లు అధిక కరెంట్ బిల్లు వస్తున్నాయన్న కారణముతో తొలగించారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రతి డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● నూతన డిస్ట్రిబ్యూటరీ కమిటీలను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల

● రైతాంగ అభ్యున్నతిలో సాగునీటి సంఘాల కీలకపాత్ర పోషించాలి



గుడివాడ (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి సంఘాలను పటిష్ట పరచి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లను గుడివాడ ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం ప్రజావేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం అభినందించారు. ఈ సందర్భంగా శాలువాలతో వారిని సత్కరించారు. రైతులందరినీ సమన్వయం చేసుకుంటూ.. వ్యవస్థీకృత సాగుతో రైతాంగానికి మంచి చేసేలా కమిటీలు పనిచేయాలని డి.సి.ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ... వర్షం నీరు పడితే పొలాల్లోకి లేదా కాలువల్లో ఉండే వ్యవస్థను వచ్చే ఏడాది కల్లా తీసుకొస్తామన్నారు. కృష్ణ డెల్టా పరిధిలోని రైతాంగ శ్రేయస్సు కోసం.. ప్రజా ప్రతినిధులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రైతుల మంచి కోసం డి.సీ కమిటీల ఎన్నికల్లో తనకు సహకరించిన ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్‌లకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. రైతన్నలతో స్నేహభావంతో ఉంటూ.. నియోజకవర్గాలతో సంబంధం లేకుండా రైతాంగ అభివృద్ధికి నీటి సంఘాలన్నీ పనిచేయాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వం ఆర్భికేల పేరుతో రైతాంగాన్ని మోసం చేయడం తప్ప వారి కోసం చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. కనీసం దాన్యం సంచులను కూడా ఏర్పాటు చేయలేని దారుణ పరిస్థితిలు నాటి ప్రభుత్వంలో నెలకొని ఉండేవని మండిపడ్డారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం సహకరించకపోయిన ఎన్నో ప్రయాసలకోర్చి ధాన్యం అమ్మితే రైతు ఖాతాలో నగదు జమ అయ్యేసరికి నెలలు గడిచిపోయేవని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుందన్నారు. కాలువల్లో కూడికలు తీయడం మొదలుకొని ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో గంటల వ్యవధిలో నగదు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని కొనియాడారు. సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో రైతాంగ అభ్యున్నతికి తామంతా నిబద్ధతతో పని చేస్తామని డి.సి ఛైర్మన్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పేర్ని నాని బొక్కేసిన రేషన్ బియ్యాన్ని కక్కిస్తాం

●నీతులన్నీ చెప్పడానికేనా

●వైసీపీ నేతల రేషన్ దందాపై ధ్వజమెత్తిన గురుమూర్తి



తోట్లవల్లూరు (చైతన్యరథం): వైసీపీ నేతల రేషన్ బియ్యం అక్రమాలను, దందాలను వదిలే ప్రసక్తే లేదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైకాపా రాష్ట్రంలోని నిరుపేదల కడుపు కొట్టిందని, ఆహార భద్రత కోసం నిల్వ చేసిన బియ్యాన్ని మాయం చేసిన పేర్ని నాని అవినీతి లీలలు అన్నీ ఇన్ని కావని దుయ్యబట్టారు. అందరూ శ్రీ వైష్ణవులే, చట్టిలో చేపల కూర మాయం....అన్నట్లు మాజీ మంత్రి పేర్ని నాని ఆయన సతీమణి, ఆయన కుమారుడు, వైసీపీ పార్టీ పెద్దలు అందరూ మంచివాళ్లే అయితే, మరి గోదాముల్లో 185 మెట్రిక్ టన్నుల బియ్యం ఏమైనట్లు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అనగానే హడావిడిగా భుజాలు తడుముకొని కోటి రూపాయలు డీడీలు ఎందుకు సమర్పించినట్లు అని ప్రశ్నించారు. మాజీ మంత్రి పేర్ని నానికి చెందిన గోదాముల్లో రేషన్ బియ్యం మాయం అయిన ఘటనను కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్నారు. వైసీపీ పెంచి పోషించిన రేషన్ దందా విష వృక్షంగా మారి, ప్రభుత్వాలని సైతం శాసించే స్థాయికి ఎదిగిందని, దీనిని కూకటి వేళ్ళతో సహా సమూలంగా పెకలించివేసే పనిని కూటమి ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. మచిలీపట్నం ప్రాంతంలో పేర్ని నాని తన సతీమణి జయసుధ పేరుతో నిర్మించిన 2 గోడౌన్లలో పౌరసరఫరాలశాఖ అధికారులు రేషన్ బియ్యం నిల్వ ఉంచగా, జాగ్రత్తగా ఉంచాల్సిన పేర్ని నాని ఆ బియ్యాన్ని పక్కదారి పట్టించేశారన్నారు. ప్రాథమికంగా రికార్డుల ప్రకారం చూస్తే 185 మెట్రిక్ టన్నుల బియ్యం మాయం అయినట్లు గుర్తించారని, ఐదేళ్ల కాలంలో ఇంకా ఇలాంటి అవినీతి ఎంత జరిగిందో అధికారులు లోతైన దర్యాప్తు చేస్తారని అన్నారు. ఈ అవినీతిలో ఎన్ని చేతులు కలిశాయి ఎన్ని వందల కోట్లకు - వేల కోట్లకు ఈ దందా విస్తరించిందో కూడా ఆధారాలను వెలికి తీయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పేర్ని నానితో పాటు ఈ అవినీతి దందాలో భాగస్వాములైన వైసీపీ పెద్దల పేర్లు బయటికి రావాలని, కక్కుర్తితో పేదవారి రేషన్ బియ్యం బొక్కిన వారందరి చేత కక్కించి, జైలు ఊచలు లెక్కబెట్టించే బాధ్యతను ఈ ప్రభుత్వం తప్పక చేపడుతుందని గురుమూర్తి స్పష్టం చేశారు.

# రహదారుల అభివృద్ధికి సహకరించండి

◆కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో రహదారుల అభివృద్ధే ధ్యేయంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారు. జిల్లాలో రహదారులకు సంబంధించి పలు అంశాలను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలో పలు సమస్యలకు పరిష్కారానికి దోహదపడే రహదారులకు మోక్షం కల్పించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరీని లిఖిత పూర్వకంగా కోరారు. కావలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. దుత్తలూరు- కావలి రోడ్డు పనుల్లో వేగం పెరిగేలా అధికారులను ఆదేశించాలన్నారు. రాజుపాలెం నుంచి రామాయపట్నం పోర్టు వరకు రహదారిని అభివృద్ధి చేయాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి వినతులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. కావలి బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దుత్తలూరు, కావలి రోడ్ల పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

టెలీకాం అడ్వైజరీ కమిటీ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

నెల్లూరు జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖమంత్రి జ్యోతిరాధిత్య సింధియా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాస్థాయిలో టెలికం అడ్వైజరీ కమిటీ ఏర్పాటుకు వివిధ నియోజకవర్గాల నుంచి పలువురి పేర్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఈ సిఫార్సులకు కేంద్ర మంత్రి ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. టెలికం అడ్వైజరీ కమిటీకి ఎంపీ వేమిరెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలానికి చెందిన కటారి రమణయ్య, కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలేనికి చెందిన గుర్రం మాల్యాద్రి, నెల్లూరు రూరల్, శ్రీహరి నగర్‌కు చెందిన బొప్పూరు ప్రసాద్, కావలి నియోజకవర్గానికి చెందిన కుట్టుబోయిన బ్రహ్మానందం, నెల్లూరు సిటీకి చెందిన ఏటూరి రమేష్ బాబు, కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేటకు చెందిన ముంగర గోపాల్, ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలానికి చెందిన తాటికొండ అనూష, నెల్లూరు రూరల్‌కు చెందిన వేదనపర్తి సురేంద్ర రెడ్డి ఎంపికయ్యారు. టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడంపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ పేర్లను సిఫార్సు చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ సహకారంతో జిల్లాలో టెలికం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు.



# రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు పరిష్కారం

◆గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చునని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం కొమరోలు మండలం, రాజుపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గ్రామాల్లో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వచ్చి, వారి సమస్యలను పరిష్కారం చేస్తుందన్నారు. పాస్ బుక్‌లో పేరు మార్పులు, ఆన్ లైన్ సమస్యలు, రహదారి వంటి సమస్యలను రెవిన్యూ సదస్సులో పరిష్కారం చేసుకోవచ్చునన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ భాగ్యలక్ష్మి, స్థానిక మాజీ ఎంపీటీసీ గోడి ఓబుల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవ రెడ్డి, నాయకులు, అధికార సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న గుర్రపు సవారీ

◆గుర్రపు సవారీ ప్రారంభించిన మంత్రి మండిపల్లి

తిరుపతి, (చైతన్యరథం): రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం తిరుపతి పర్యటనలో భాగంగా వెటర్నరీ కళాశాలలో నిర్వహించిన గుర్రపు సవారీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైనే కాకుండా క్రీడలలో కూడా రాణించి మంచి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. గుర్రపు సవారీలో మంచి నైపుణ్యం పొందడం వల్ల రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో జరిగే గుర్రపు సవారీ ప్రదర్శనల్లో పాల్గొని మెడల్స్ సాధించవచ్చునన్నారు. మంచి నైపుణ్యం గల వారు విద్యార్థులకు గుర్రపు సవారీ శిక్షణ ఇవ్వాలన్నారు. గుర్రపు సవారీ పోటీలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): శ్రీకాళహస్తి మండలం, ముచ్చువోలు గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకే పాలన అనే ఉద్దేశంతో సదస్సులను తలపెట్టారన్నారు. గత ఐదు సంవత్సరాలలో కబ్జాకు గురైన భూములు, ప్రభుత్వ భూములు, భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. పజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వయంగా స్వీకరించిన ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు కృషి

సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్, మంత్రి లోకేష్ ఆలోచనలతో కార్యాచరణ - ఏపీ ఈఎంసీ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ





వెంకటగిరి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ పర్యావరణ పరిరక్షణ విషయంలో అత్యంత శ్రద్ధాశక్తులు చూపిస్తున్నారని ఏపీ ఈఎంసీ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. అందుకు అనుగుణంగా వారి ఆలోచనలను సవాలుగా తీసుకుని లక్ష్య సాధనకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. కోస్టల్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి సందర్శించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ అనేక పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాలను సేకరించి వాటిని ట్రీట్మెంట్ చేసి పర్యావరణం దెబ్బతినకుండా కాపాడిందన్నారు. ఇలాంటి ప్లాంట్లు మరిన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి పర్యావరణం కాపాడడానికి కృషి చేస్తామన్నారు. రానున్న తరాల వారికి మంచి పర్యావరణం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటి సారి ఒక కొత్త ఆలోచనా విధానంతో సాంకేతికంగా ఆలోచించి ముందడుగు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, పీసీబీ అధికారి అశోక్ కుమార్, ఎపీఎంసీఎల్ జీఎం వెంకటే శ్వర్లు,చెన్ను తిరుపాల్‌రెడ్డి, వేంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానంతో సమానం

◆రక్తాన్నిచ్చి ప్రాణాలు కాపాడండి మండిపల్లి



తిరుపతి, (చైతన్యరథం): రక్తదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి పట్టణంలోని వెటర్నరీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో మహత్తరమైన కార్యక్రమమన్నారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆపత్కాల సమయాల్లో ప్రతి రక్తపు బొట్టు కూడా వెల కట్టలేనంత విలువైనదన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలన్నారు. విరివిగా రక్తదానం చేయడం ద్వారా జిల్లాలోని అన్ని బ్లడ్ బ్యాంకుల్లో రక్తం అందుబాటులో ఉంటుందన్నారు. దీంతో అవసరమైన వారందరికీ బ్లడ్ సమస్య లేకుండా ఇవ్వవచ్చునున్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారు 62 సంవత్సరాలలోపు ఉన్నవారు రక్త దానం చేయవచ్చన్నారు. ప్రతి వ్యక్తి సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చునన్నారు.





# చివరి ఆయకట్టు వరకూ నీరందించాలి

## ◆అధికారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశం

శింగనమల (చైతన్యరథం): హెచ్.హెల్.సి కెనాల్ గట్టపై నిఘా పెట్టి ఎక్కడా లీకేజీలు లేకుండా చివరి ఆయకట్టు వరకూ నీరందించాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులను ఆదేశించారు. నార్పల మండలంలోని హెచ్.ఎల్.సి. కెనాల్ 84 కెఎం వద్ద నుండి 96 కెఎం వరకు దాదాపు 10 కి.మీ.లు కెనాల్ వెంబడి నడుస్తూ, సక్రమంగా నీటిపారుదల జరుగుతుందో లేదోనని ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామంలో కెనాల్‌కు గండి పడితే 48 గంటల్లోనే మరమ్మతు పనులు చేపట్టి, గేట్లు కూడా అమర్చి, నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. అయితే 230 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే, 105 క్యూసెక్కుల నీరు మాత్రమే చెరువులకు చేరుతున్నదని, నీరు విడుదల చేసిన చోటు నుండి చెరువులకు నీరు చేరే వరకు కాలుల్లో పిచ్చి మొక్కలు, వ్యర్థాలు, బండరాళ్లు ఉండటంతో నీటి ప్రవాహ వేగం తగ్గడాన్ని గమనించినట్లు తెలిపారు.

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి వనరులను పట్టించుకోకపోవడమే దీనికి కారణమని విమర్శించారు. అంతేకాకుండా లీకేజీలను మరమ్మతులు చేయకుండా నీటిని వృథా చేయడంతో పంటలకు సాగునీరు అందించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో చాలా శ్రద్ధ పెట్టి పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎక్కడ లీకేజీలు లేకుండా, ఎప్పటికప్పుడు లష్కరులను, జె.ఇ.లను హెచ్.హెల్.సి. కెనాల్ గట్టులపై నిఘా పెట్టే విధంగా పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఎక్కడికక్కడ నీటి డిస్ట్రిబ్యూటరీల పరిధిలోని లీకేజీలు తెలుసుకొని మరమ్మతులు చేస్తే, చివరి ఆయకట్టు వరకు నీరు చేరుతుందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల నాయకులు, నీటి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్, వైస్ చైర్మన్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జీజీహెచ్‌ని మరింత అభివృద్ధి చేయాలి

## ◆వైద్య విభాగాధిపతుల సమావేశంలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టీకరణ

కడప (చైతన్యరథం): జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న జిల్లా సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్) ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వైద్య విభాగాధిపతులతో అన్నారు. బుధవారం రిమ్స్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. అక్కడి సెమినార్ హాలులో వైద్య విభాగా ధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కేవలం జిల్లా ప్రజలకు మాత్రమే కాకుండా రాయలసీమ స్థాయిలో కూడా ప్రజలకు అత్యుత్తమ, మెరుగైన వైద్య సేవలు అందిస్తూ... రాష్ట్రంలోనే అత్యుత్తమ టీచింగ్ హాస్పిటల్‌గా పేరు గడించిందన్నారు. సువిశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో మెరుగైన వైద్యసేవలతో వేలాది మంది ప్రజలకు ప్రతి నిత్యం ప్రాణ రక్షణ కల్పిస్తున్న జిజిహెచ్ ఆసుపత్రిని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. జిజిహెచ్ పరిధిలో ఇప్పటికే చాలా అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, అందులో భాగంగానే.. అధునాతన సదుపాయాలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కేన్సర్ రీసెర్చ్ ఆసుపత్రి, నేత్ర వైద్యశాల, మానసిక వైద్యశాలలు ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మరో 5-6 నెలల్లో అత్యాధునిక వైద్య సేవలు అందించే మెడికల్ హబ్‌గా వైఎస్ఆర్ జిల్లా జిజిహెచ్ తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం దిశగా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.

అత్యంత విలువైన, అధునాతన వైద్యపరికారాలను కలిగిన ఈ హాస్పిటల్‌లో వైద్య విభాగాధిపతులు కేవలం వైద్యం వరకే పరిమితం కాకుండా ఆయా విభాగాల్లో పరికరాల నిర్వహణ, యాజమాన్యంపై కూడా దృష్టి సారించాలన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రతి రోగికి 100% సంతృప్తికరంగా తిరిగి ఇంటికి వెళ్లేలా వైద్యసేవలు అందించాలన్నారు. రోగులకు వైద్యం అందించే విషయంలో ఎలాంటి కొరత రాకుండా ఆసుపత్రి యాజమాన్యం జాగ్రత్త వహించాలన్నారు.

ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో అవసరమైన మందులను ప్రణాళికాబద్ధంగా నిల్వ ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను కూడా పటిష్టం చేయాలన్నారు. రక్తనిధి కేంద్రంలో అన్ని రకాల రోగులకు అత్యవసరమైన అన్ని గ్రూపుల రక్తాన్ని అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిజిహెచ్‌లోని అన్ని విభాగాల్లో అవసరమైన వసతులు, వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అన్ని వివరాలను ఆయా వైద్య విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఆయా విభాగాల్లో ఎలాంటి కొరత లేకుండా అవసరమైన వైద్య పరికరాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జీజీహెచ్ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అవసరమైతే సీఎస్ఆర్ నిధుల ద్వారా కూడా మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ నాగరాజు, ఏపీవీవీపీ జిల్లా కో ఆర్డినేటర్ హిమదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ రమాదేవి, రిమ్స్ ప్రిన్సిపాల్ సురేఖ, ఆర్ఎంఓ శ్రీనివాసులు, డిప్యూటీ ఆర్ఎంవోలు రాజేశ్వరి, శ్రీధర్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ బాలాంజనేయులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ శ్వేత, అన్ని విభాగాల వైద్యాధిపతులు పాల్గొన్నారు.

# సొంత ఇల్లు లేని పేదలు పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోవాలి

చెన్నూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సొంత ఇల్లులేని పేద ప్రజలు పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల హౌసింగ్ ఏఈ మినీల్ కుమార్ తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం-2లో పక్కా గృహాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు కోసం అవసరమైన స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలు, లేదా తాసిల్దార్ ద్వారా పొందిన అనుబంధ పత్రాలు , ఆదాయ ధ్రువీకరణ పత్రం , కుల ధ్రువీకరణ పత్రం , భార్యాభర్తల ఆధార్ కార్డు , రేషన్ కార్డు , బ్యాంక్ అకౌంట్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబరు తదితర పత్రాలతో హౌసింగ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. సొంత ఇల్లు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

## ◆రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ

రాప్తాడు (చైతన్యరథం): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం చెన్నేకొత్తపల్లి మండలం, గంగినేపల్లి రెవెన్యూ పరిధిలో రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెవిన్యూ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# మాదిగల ఆత్మీయ సమావేశం

అనంతపురం (చైతన్యరథం): అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో బుధవారం దళిత నేత శంకర్ మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



# పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి

## ◆ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హామీ

ధర్మవరం (చైతన్యరథం): పద్మశాలీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో నూతనంగా ఎంపికైన పద్మశాలీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులైన పుత్తరుద్రయ్య, జింక నాగభూషణంతో పాటు పలువురు పద్మశాలి కులస్తులు బుధవారం పరిటాల శ్రీరామ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో పద్మశాలీలు కూటమికి అండగా నిలిచారని, ధర్మవరంలో కూటమి అభ్యర్థి సత్యకుమార్ గెలుపు కోసం పనిచేశారని అన్నారు. పద్మశాలీలలో ఎక్కువగా చేనేత రంగంపై ఆధారపడి ఉన్నారని, వారి సమస్యలను ఇప్పటికే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. చేనేత వృత్తికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా కార్మికులకు మెరుగైన జీవితం ఉండే విధంగా ధర్మవరంలో చిన్నతరహా పరిశ్రమల గురించి చర్చిస్తున్నట్లు వివరించారు . పద్మశాలీలు ఐక్యంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఈ సందర్భంగా శ్రీరామ్ ఆకాంక్షించారు.

# పీఎం కార్యాలయంలో ఆ నలుగురు!

### ◆మోదీ, అమిత్ షా, మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ భేటీ



న్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బుధవారం ప్రధానమంత్రి కార్యాలయంలో పీఎం నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ భేటీ అయ్యారు. జాతీయ మానవహక్కుల కమిషన్ నియామకం విషయమై ఈ భేటీ జరిగింది.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్‌ను ఎంపిక చేసే కమిటీలో పీఎం, కేంద్ర హెూంమంత్రి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్, ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు సభ్యులుగా ఉంటారు. అయితే ప్రస్తుతానికి మోదీ, అమిత్, ఖర్గే, రాహుల్ మధ్యే సమావేశం జరిగింది. ఇదిలాఉంటే.. మంగళవారం రాజ్యసభలో చర్చ నేపథ్యంలో అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతోన్న సంగతి తెలిసిందే. హెూంమంత్రి వ్యాఖ్యలను విపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టడం, భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ప్రత్యేక చర్చ అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. పలుమార్లు ఉభయసభలు వాయిదా పడుతూ వచ్చాయి. రాజ్యాంగంపై రాజ్యసభలో మంగళవారం జరిగిన చర్చ సందర్భంగా అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. డాక్టర్ అంబేద్కర్ పేరును పదేపదే వల్లె వేస్తుండటం కాంగ్రెస్‌కు 'ఫ్యాషన్'గా మారిందంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ కన్నెర్ర చేసింది. అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఎంపీలు పార్లమెంటు వెలుపల అంబేద్కర్ ఫోటోలతో బుధవారం నిరసన తెలిపారు.

#### అమిత్‌షా నిజమే చెప్పారు: మోదీ

పార్లమెంటులో అమిత్‌షా మాట్లాడిన వీడియోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ షేర్ చేస్తూ బుధవారం ఒక ట్వీట్ చేశారు. అమిత్‌షా కాంగ్రెస్ చీకటి చరిత్రను బయటపెట్టారని, ఆయన మాట్లాడిన వాస్తవాలను చూసి వాళ్లు ఉలిక్కిపడటంతో కొత్త నాటకాలు ఆడుతున్నారని, ప్రజలకు మాత్రం నిజం తెలుసునని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఓ పార్టీ చేసిన ప్రయత్నాలు దేశ ప్రజలందరికీ తెలుసునని గాంధీ ఫ్యామిలీని పరోక్షంగా తప్పుపట్టారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటివి ఈతరహాలోనివేనని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.



### ముంబై తీరంలో పెను విషాదం

## ఫెర్రీ మునిగి 13 మంది దుర్మరణం

ముంబై: ముంబై తీరంలో పెనువిషాదం చోటుచేసుకుంది. ఫెర్రీ సముద్రంలో మునిగిపోయిన ప్రమాదంలో 13 మంది దుర్మరణం చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులలో ముగ్గురు నేవీ సిబ్బంది కూడా ఉన్నారు. 101 మందిని రక్షించినట్టు అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3.55 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

సంఘటన వివరాల ప్రకారం, 'గేట్‌వే ఆఫ్ ఇండియా' నుంచి సుమారు 100 మంది పర్యాటకులతో 'నీల్‌కమల్' అనే ఫెర్రీ బయలుదేరింది. ఇదే సమయంలో చక్కర్లు కొడుతూ వేగంగా వచ్చిన నేవీ స్పీడ్ బోటు ఊహించని విధంగా ఫెర్రీని ఢీకొట్టింది. ఫెర్రీ ఒక్కసారిగా తలకిందులై నీటమునిగి పోవడంతో హాహాకారాలు చెలరేగాయి. 11 నేవీ పడవలతో సహా 3 తీర ప్రాంత దళం పడవలు, నాలుగు హెలికాప్టర్లు రంగంలోకి దిగాయి. పోర్ట్ అధికారులు, తీరప్రాంత సిబ్బంది, మత్స్యకారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

#### సీఎం ఫడ్నవిస్ తీవ్ర విచారం

ముంబై తీరంలో జరిగిన ప్రమాదంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించారు. ఎలిఫెంటా కేవ్స్‌కు వెళ్తున్న నీల్‌కమల్ బోట్ ప్రమాదానికి గురైనట్టు సమాచారం అందిందని, తక్షణ సహాయక చర్యలకు నేవీ, కోస్ట్‌గార్డ్, పోర్ట్, పోలీసు టీమ్‌లను పంపామని సీఎం చెప్పారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

#### రాష్ట్రపతి సంతాపం

ఇండియన్ నేవీ క్రాఫ్ట్ బోటు, ప్రయాణికుల ఫెర్రీ బోటు ఢీకొన్న దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. సహాయక చర్యలు విజయవంతం కావాలని, సురక్షితంగా బయటపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం "ఎక్స్"లో పోస్ట్ చేశారు.

## జమిలి జేపీసీలో ప్రియాంక గాంధీ?



న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జమిలి ఎన్నికల రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రతిపక్షాల డిమాండ్‌తో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పంపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును పరిశీలించే జేపీసీ నామినీ జాబితాలో కాంగ్రెస్ తరపున ఆ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ పేరు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

ఆమెతో పాటు కాంగ్రెస్ నుంచి మనీశ్ తివారీ, రణ్‌దీప్ సూర్జేవాలా, సుఖ్‌భగత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. ఈ కమిటీలో సభ్యులుగా కల్యాణ్ బెనర్జీ, సాకేత్ గోఖలేల పేర్లను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అనువుగా 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 90 నిమిషాల చర్చ అనంతరం ఓటింగ్ జరగ్గా బిల్లుకు అనుకూలంగా 269 మంది.. వ్యతిరేకంగా 198 మంది ఓటేశారు. అయితే ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమంటూ ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నందున జేపీసీకి పంపాలని డిమాండ్ చేశాయి. దీంతో ఈ బిల్లును జేపీసీకి పంపారు. ఈ కమిటీలో ప్రియాంక గాంధీ కూడా సభ్యురాలు కానున్నట్లు తెలుస్తోంది.

## పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే..

### ◆పంజాబీ రైతుల రైల్‌రోకో



చండీఘడ్: తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందేనని పంజాబీ రైతులు కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పంజాబీ రైతులు రైల్‌రోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఛలో ఢిల్లీ ప్రయత్నం విఫలం కావడంతో.. ఆ రైతులు ఇప్పుడు రైళ్లను ఆపేస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు రైళ్లను నిలిపివేశారు. రాష్ట్రంలోని అనేక మార్గాల్లో మూడు గంటల పాటు రైల్ రోకో నిర్వహించారు.

సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు కిసాన్ మజ్దూర్ మోర్చాలు రైల్‌రోకోకు పిలుపునిచ్చాయి. రైలు పట్టాలపై రైతులు బైఠాయించినట్లు కిసాన్ మజ్దూర్ మోర్చా నేత సర్వాన్ సింగ్ పందేర్ తెలిపారు. ఢిల్లీ మార్చ్‌ను అడ్డుకోవడంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి శంభూ, కన్నౌరి సరిహద్దుల మధ్య రైతులు ధర్నా చేపడుతున్న విషయం తెలిసిందే.

కన్నౌరు సరిహద్దు పాయింట్ వద్ద పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ దీక్ష చేపడుతున్నారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 101 మంది రైతులు డిసెంబర్ 6,8, 14వ తేదీల్లో ఢిల్లీలో ప్రవేశించేందుకు ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నాలను హర్యానా భద్రతా దళాలు అడ్డుకున్నాయి.

ఇదిలావుండగా పంటలకు కనీస మద్దతు ధరతో పాటు రుణమాఫీ, పెన్షన్, విద్యుత్తు ధరల తగ్గింపు, పోలీసు కేసులు ఎత్తివేత లాంటి డిమాండ్లపై రైతులు పోరాడుతున్నారు.

## రాజస్థాన్‌లో మందు గుండు పేలి ఇద్దరు జవాన్ల మృతి

బికనీర్: రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలో బుధవారం ప్రమాదవశాత్తు మందగుండు పేలడంతో ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ నార్త్ క్యాంప్ ఆర్టిలరీ ప్రాక్టీస్ సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ పేలుడులో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో సైనికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే సూరత్‌గఢ్‌లోని మిలటరీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సైనిక విన్యాసాలు జరుగుతున్న ఫైరింగ్ రేంజ్‌లోని చార్లీ సెంటర్‌లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న సైనికాధికారులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు.

## సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్యం

### ◆ఆప్ మరో హామీ..



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆప్ మరో కీలక హామీ ప్రకటించింది. ఢిల్లీలోని సీనియర్ సిటిజన్లు అందరికి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. మరోసారి ఆప్ అధికారంలోకి వస్తే 60 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ ఉచిత వైద్యం అందించేలా 'సంజీవని యోజన' అమలు చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవాల్ తెలిపారు. 'వయో వృద్ధుల సంరక్షణ మా బాధ్యత. మీరెంతో కష్టపడి పనిచేసి దేశాన్ని ముందుకు తీసుకొచ్చారు' అన్నారు. సీనియర్ సిటిజన్లు అనారోగ్యానికి గురైతే వారి చికిత్సకు అయ్యే ఖర్చుకు గరిష్ఠ పరిమితి ఏమీ ఉండదని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని.. ఆప్ కార్యకర్తలే ఇళ్లకు వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. వారు ఇచ్చే కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే.. ఈ ఉచిత చికిత్స విధానాన్ని అమలు చేస్తామని ఆయన తెలిపారు.